ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 122 | శనివారం 31 జనవరి 2026 | పేజీలు - 10 వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

# జాతి పితకు నివాళి

## రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన రాష్ట్రపతి,ప్రధాని

## మహాత్ముడికి నివాళి అర్పించిన చంద్రబాబు, జగన్

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 30::**

మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా రాజ్ ఘాట్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీసహా పలువురు ప్రముఖులు గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, రిటైర్డ్ అధికారులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు. రాజ్‌గాట్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. ఆయన విలక్షణ వ్యక్తిత్వం, విజయాలు మన దేశస్థులకు ఎల్లప్పుడూ సరైన మార్గాన్ని చూపిస్తూ ప్రేరణగా ఉంటాయి. అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన (మిగతా 2లో)





# ఆర్థిక అసమానతల నిర్మూలనే పీ-4 లక్ష్యం



- సమాజానికి ఇచ్చినప్పుడే నిజమైన సంతృప్తి..
- జన్మభూమికి ప్రవాసాంధ్రుల సేవలు స్ఫూర్తిదాయకం..
- పేదలకు నాణ్యమైన సేవలే సంజీవని లక్ష్యం...
- గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మాతా-శిశు కేంద్రం ప్రారంభంలో సిఎం చంద్రబాబు..

**గుంటూరు (తెలుగోడు), జనవరి 30 :**

ఎంత ఎదిగినా జన్మభూమిని మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సంపాదించిన దాంట్లో కొంత సమాజసేవకు వినియోగిస్తే కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిదని పేర్కొన్నారు. గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన కానూరి--జింఖానా మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కేంద్ర నిర్మాణానికి గుంటూరు వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళాలను సమకూర్చగా, అవసరమైన పరికరాలు, ఫర్నిచర్ కోసం ప్రభుత్వం రూ.27 కోట్లు వెచ్చించింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమాజంలో ఇంకా మంచి మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారని అన్నారు. సాధారణంగా నలభై, యాభై ఏళ్ల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మర్చిపోతారని భావన ఉంటుందని, అయితే చదువుకున్న కళాశాల్ని (మిగతా 2లో)

# కేసులకు భయపడం

- తాడేపల్లిలో జగన్‌ను కలిసిన చెవిరెడ్డి, అతని కుమారులు..
- చెవిరెడ్డిని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న జగన్..
- ఎన్నికేసులనైనా ఎదుర్కుంటాం..
- కేసులు పెట్టే కొద్దీబలంగా మారుతాం.. చెవిరెడ్డి..



**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 30 :**

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చంద్రగిరి మాజీ శాసన సభ్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ ఉదయం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ భేటీ తాడేపల్లిలోని జగన్ నివాసంలో జరిగింది. చెవిరెడ్డితో పాటు ఆయన కుమారులు మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్ చెవిరెడ్డిని, ఆయన కుమారులను (మిగతా 2లో)

# లడ్డూలో కల్తీనెయ్యి

- సిబిఐ చార్జిషీట్‌లో కొవ్వుల మీద స్పష్టతలేదు..
- నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ ..
- జగన్, వైవీ సుబ్బారెడ్డిఖాతాలపై నేరుగా టార్గెట్..
- కల్తీ నెయ్యితో 20కోట్లలడ్డూల తయారీ.. బీఆర్ నాయుడు



**తిరుమల (తెలుగోడు), జనవరి 30 :**

గత వైసీపీ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూల తయారీలో వాడిన నెయ్యిలో కల్తీ నేరంపై రాజకీయ చర్చలు కొనసాగుతున్నాయి. గతంలో టీడీపీ 2లో

# నిర్మలా సీతారామన్ రికార్డు

## వరుసగా 9వ సారి బడ్జెట్ సమర్పణ



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 30 :**

నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెడెట్ ప్రవేశ పెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ (మిగతా 2లో)

# త్వరలో ఉద్యోగాల జాతర



## ఉగాది నాటికి జాబ్ క్యాలెండర్.. 99వేల ఉద్యోగలకు రంగం సిద్ధం

## ఏపీపీఎస్సీద్వారా 20 నోటిఫికేషన్లు.. ప్రధాన శాఖల్లో భారీగా ఖాళీలు

## నేరుగా నియామకాలకు అవకాశం..

**అమరావతి (తెలుగోడు), జనవరి 30 :**

నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ కోసం ముహూర్తం ఖరారు చేసింది. ఈ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల దిశగా కసరత్తు వేగవంతం చేసింది. ఉగాది నాడు జాబ్ క్యాలెండర్‌ను అధికారికంగా విడుదల చేసి ఉద్యోగాల భర్తీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలంటూ మంత్రి నారా లోకేష్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు శాఖలవారీగా భర్తీ చేయాల్సిన ఉద్యోగాల వివరాలను సేకరిస్తున్నారు. పోస్టుల ఖాళీలతో పాటు ప్రస్తుతం కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను కూడా లెక్కగడుతున్నారు. ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని నిధి హెచ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్‌లో ఈ వివరాలన్నీ నమోదు చేయిస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల్లో కలిపి సుమారు 30 శాతం వరకు ఖాళీలు (మిగతా 2లో)

# దుష్ప్రచారాలను తిప్పి కొడదాం



## ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి చేరవేయండి.. మంత్రి లోకేష్ పిలుపు

**కాకినాడ (తెలుగోడు), జనవరి 30 :**

ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.టీడీపీ 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నేతలకు ముఖ్యమైన సూచనలు చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. అభివృద్ధిపైనే కాదు, దుష్ప్రచారాల రాజకీయాన్ని కూడా ఎదుర్కోవాలని చెప్పారు. 2014 -19 మధ్య టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినా.. వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని, అదే ఓటమికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్‌లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. కూటమి నాయకుల మధ్య సఖ్యత చాలా ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా, కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకొని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. (మిగతా 2లో)

# చార్జ్‌షీట్‌ను వక్రీకరిస్తూ వైసీపీ పై నిందలు




## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం..

## తిరుమల లడ్డూ పేరుతో తప్పుడు ప్రచారం..ఫ్లెక్సీలపై చర్యలు తీసుకోవాలి

## ఫ్లెక్సీల ఏర్పాటు బాధ్యులపై కేసులు నమోదుకై డిజిపికి వైసీపీ లేఖ

**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 30 :**

తిరుమల లడ్డూకు వాడిన నెయ్యి కల్తీ అంశంపై సీబీఐ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఛార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం, రాష్ట్రంలో అధికార కూటమి పార్టీల నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం ప్రారంభించారని ఆ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. "మహాపాపం" అనే పేరుతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ, వైసీపీ నేతలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించింది.ఈ నేపథ్యంలో వైయస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఇవాళ రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తాకు పార్టీ తరఫున లేఖ రాశారు. సీబీఐ సిట్ ఛార్జిషీట్‌లోని అంశాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తూ, వైయస్సార్‌సీపీని, ఆ పార్టీ నేతలను నిందించే విధంగా గుంటూరు, పిడుగురాళ్ల, వినుకొండ, దర్శి సహా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని లేఖలో పేర్కొన్నారు.నిజానికి సిట్ ఛార్జిషీట్‌లో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి (మిగతా 2లో)

# ప్రశంసలు కాదు...పనిపైనే శ్రద్ధ

## ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాల్సిందే .....ఉత్తరాంధ్ర పంచాయితీ అధికారులతో డిప్యూటీ సిఎం పవన్

**అమరావతి (తెలుగోడు), జనవరి 30 :**

తనకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదని, క్షేత్రస్థాయిలో నిజమైన పని మాత్రమే కావాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తేల్చి చెప్పారు. ఉన్నత స్థాయి అధికారుల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు పూర్తి నిబద్ధతతో పని చేయాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉత్తరాంధ్ర పంచాయతీరాజ్ అధికారుల సమావేశంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. అధికారులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్ వంటి కీలక పథకాల అమలులో నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోయినా, పనిలో అలసత్వం చూపించినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోషల్ ఆడిట్ ప్రక్రియను కూడా మొక్కుబడిగా కాకుండా పక్కాగా నిర్వహించాలని సూచించారు. అభివృద్ధి



ఫలాలు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికీ చేరాల్సిందేనని, అలా జరగకపోతే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.. ఇక, తన వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు, సిఫార్సులు ఉండవని పవన్ కల్యాణ్ స్పష్టంగా చెప్పారు. ప్రతి అధికారి నిబంధనల ప్రకారమే పని చేయాలన్నారు. గత ప్రభుత్వంలో పని చేసిన కొంతమంది అధికారులు ఇప్పటికీ పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తూ ప్రభుత్వ విధానాల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి వ్యవహారాలను ఇకపై సహించబోమని (మిగతా 2లో)

# భవిష్యత్‌పై అవగాహన అవసరం

- అగస్త్య టీచర్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం..
- విద్యార్థుల వసతుల కేంద్రానికి శంకుస్థాపన..
- ఒబెరాయ్ విజిటర్స్ సెంటర్‌కు శ్రీకారం..
- సాగునీటి పనుల పరిశీలన.. కుప్పం పర్యటనలో సిఎం బిజీ..



**కుప్పం (తెలుగోడు), జనవరి 30 :**

ప్రపంచంలో వస్తున్న మార్పులను స్టడీ చేస్తూ భవిష్యత్ ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారని అన్నారు. శుక్రవారం సిఎం చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో పర్యటించారు. ఇందులో భాగంగా గుడిపల్లి సమీపంలో అగస్త్య విద్యాచల అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీచర్ ట్రైనింగ్ సెంటర్‌ను సీఎం చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ అందించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం ట్రైనింగ్ సెంటర్‌లోని సదుపాయాలను సీఎం పరిశీలించారు.అనంతరం విద్యార్థుల నివాస వసతుల కోసం ప్రతిపాదించిన లెర్నర్స్ అకామడేషన్ సెంటర్‌కు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు అమలుతో విద్యార్థులకు అవసరమైన నివాస సదుపాయాలు కల్పించనున్నట్లు అధికారులు వివరించారు. పర్యటనలో భాగంగా పర్యాటక అభివృద్ధికి సంబంధించిన ఒబెరాయ్ విజిటర్స్ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని సీఎం (మిగతా 2లో)

# జాతిపితకు నివాళులు



(మొదటి పేజి (తరువాయి))

సంకల్పానికి ఆయన చిహ్నంగా నిలుస్తారని తెలిపారు. మహాత్మా గాంధీ జీవితం నిజాయితీ, సత్యాగ్రహం, అహింసా మార్గదర్శకలు సామాజిక న్యాయం కోసం చేసిన ప్రేరణాత్మక ప్రయత్నాలతో గుర్తింపు పొందింది. ఆయన వ్యక్తిత్వం మరియు విజ్ఞానం యువత, ప్రజలకి సామాజిక సమతా, దేశభక్తి స్వావలంబన పట్ల ప్రేరణగా నిలుస్తాయి. కార్యక్రమంలో గాంధీకి ప్రత్యేక పుష్పాంజలి, ప్రతిమలకు పూల మాలలు, స్మరణీయ ప్రసంగాలు సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తులు, స్థానికులు, పర్యాటకులు కూడా భాగస్వామ్యమై, గాంధీ జీవితం, సూత్రాలు గురించి అవగాహన పెంపొందించుకున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేసారు. జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్ర్యం సాధించారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని అన్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళు లర్పించారు. 'సత్యం తాత్కాలికంగా ఓడినట్టుగా కనిపించవచ్చు.. కానీ ఎప్పటికీ ఓడదు' అని చెప్పడమే కాక.. తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ. నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు' అని వైఎస్ జగన్ ట్వీట్ ద్వారా పేర్కొన్నారు. ఈ ట్వీట్ ద్వారా గాంధీజీ జీవితాన్ని, ఆయన బోధనలను జగన్ గుర్తుచేసుకున్నారు.

# త్వరలో ఉద్యోగాల జాతర

(మొదటి పేజి (తరువాయి))

ఉన్నట్లు తేలింది. జాబ్ క్యాలెండర్ ప్రకటన దిశగా ఏపీ ప్రభుత్వం కసరత్తును మరింత వేగవంతం చేసింది. ఏపీపీఎస్సీ ద్వారా దాదాపు 20 నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికే డీఎస్సీ--2025 ద్వారా ఉద్యోగాల భర్తీ పూర్తయ్యింది. వచ్చే ఫిబ్రవరిలో మరో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు 157 విభాగాల్లో మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలను నిర్ధారించారు. దాదాపుగా 99 వేల ఉద్యోగాలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేయనున్నట్లు సమాచారం. రెవెన్యూ శాఖలో మొత్తం 13 వేల ఖాళీలు ఉండగా, అందులో 7 హెచ్‌ఓడీలు 4,787 ఖాళీలను నిర్ధారించారు. వీటిలో 2,552 పోస్టులు నేరుగా నియామకాలకు రానున్నాయి. అలాగే ఉన్నత విద్యాశాఖలో 7 వేల పోస్టులు ఖాళీగా ఉండగా, యూనివర్సిటీల్లో 3 వేలకుపైగా ఖాళీలను కోర్టు కేసుల పరిష్కారం అనంతరం భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో 27 వేల ఖాళీల్లో సుమారు 23 వేల పోస్టులకు నేరుగా నియామకాలు చేపట్టాల్సి ఉంది. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగంలో 4 వేలకుపైగా ఖాళీలు ఉండగా, వ్యవసాయ శాఖలో 3 వేలకుపైగా ఖాళీలు గుర్తించారు. పంచాయతీరాజ్ శాఖలో నేరుగా నియామకాలకు వచ్చే పోస్టులు 26 వేల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మరో 3 వేల పోస్టులను ఇన్ సర్వీస్ పదోన్నతుల ద్వారా భర్తీ చేయనున్నారు. ఖాళీలపై అధికారిక స్పష్టత వచ్చిన తర్వాత షెడ్యూల్ ఖరారు చేసి ఉగాది నాడు జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది.

# ఆర్థిక అసమానతల నిర్మూలనే పీ-4 లక్ష్యం



(మొదటి పేజి (తరువాయి))

గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థ ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సేవ చేయడం గర్వకారణమని ప్రశంసించారు. భవిష్యత్తులో కేంద్ర నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు రాకుండా బ్యాంకులో నిధులు జమ చేయడం గొప్ప దాతృత్వానికి నిదర్శనమని తెలిపారు. మనతో పాటు సమాజం కూడా బాగుండాలన్నదే భారతీయ సంస్కృతి అని చెప్పారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైద్య విద్య పూర్తి చేసిన అనేక మంది విదేశాలకు వెళ్తున్నారని, అప్పట్లో దీనిని మేధస్సు నష్టం అంటూ విమర్శించారని, కానీ రాబోయే రోజుల్లో అదే మేధస్సు లాభంగా మారుతుందని తాను చెప్పానని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నేడు ప్రవాసాంధ్రుల సేవలే ఆ మాటలకు సాక్ష్యమని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం పీ--ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభించామని చంద్రబాబు స్పష్టం చేశారు. ధనిక, పేదల మధ్య వ్యత్యాసాలు పెరుగుతున్న నేపథ్యంలో పేదలు సంపాదించే స్థాయికి చేరినప్పుడే ఆర్థిక అసమానతలు తగ్గుతాయని పేర్కొన్నారు. చదువే జీవితాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని, అంబేద్కర్, అబ్దుల్ కలామ్ ఆర్థిక సాయంతోనే అత్యున్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. పీ--ఫోర్ కార్యక్రమంలో ఇప్పటికే యాభై శాతం లక్ష్య సాధన జరిగిందని, 10 లక్షల 42 వేల మందిని లక్షా 2 వేల మంది దత్తత తీసుకున్నారని వెల్లడించారు. ప్రవాసాంధ్రులు మరింత ముందుకు వచ్చి పేదలకు ఆర్థిక సహాయం అందించాలని పిలుపునిచ్చారు. గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 2 లక్షల 69 వేల 245 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐదు అంతస్తుల్లో నిర్మించిన మాతా--శిశు ఆరోగ్య కేంద్రంలో మొత్తం 600 పడకలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రసూతి విభాగంలో 300 పడకలు, చిన్నారుల వైద్య విభాగంలో 200 పడకలు, మిగిలినవి అత్యవసర శిశు సంరక్షణ, ప్రత్యేక శిశు సంరక్షణ, బాలల ప్రత్యేక వైద్య విభాగాల్లో ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ నిర్మాణానికి పలువురు దాతలు కోట్ల రూపాయలు విరాళంగా అందించారని, గతంలో ఆడిటోరియం నిర్మాణానికి కూడా పూర్వ విద్యార్థులు రూ.35 కోట్లు వెచ్చించారని పేర్కొన్నారు. అమరావతి నూతన పచ్చదనం కలిగిన నగరంగా రూపుదిద్దుకుంటోందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో స్పష్టం చేసిందని చంద్రబాబు తెలిపారు. హైదరాబాద్ కంటే మెరుగైన నగరంగా అమరావతిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. క్వాంటమ్ వ్యాలీ, ఔటర్ రింగ్ రోడ్డు, పునరుత్పాదక విద్యుత్, కాలుష్యం లేని అభివృద్ధితో పదేళ్లలో గుంటూరు సహా అమరావతి ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని ధీమా వ్యక్తం చేశారు. టెక్నాలజీని ప్రజలకు చేరువ చేసి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే సంజీవని ప్రాజెక్టు లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. కుప్పంలో ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టు విజయవంతమైందని, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు చెప్పారు. 2026 నాటికి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటల్ విధానంలో నమోదు చేసి, డ్రోన్ అంబులెన్స్‌లు, ఎయిర్ అంబులెన్స్‌ల ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.



# కేసులకు భయపడం

(మొదటి పేజి (తరువాయి))

ఆప్యాయంగా ఆహ్వానించారు. చెవిరెడ్డిని ఆలింగనం చేసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం జగన్‌తో కలిసి చెవిరెడ్డి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత ఏడాది జూన్ 17న చెవిరెడ్డిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. విదేశాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలో బెంగళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనను అడ్డుకున్నారు. మద్యం అక్రమ కేసులో అప్పటికే చెవిరెడ్డిపై లుకౌట్ నోటీసులు జారీ కావడం ఈ అరెస్టుకు కారణమైంది. ఈ కేసులో గురువారం బెయిల్ మంజూరు కావడంతో, రాత్రి జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి విడుదలైన అనంతరం చెవిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు సంతృప్తి పొందే వరకు ఎన్ని కేసులైనా పెట్టుకోవచ్చని సవాల్ విసిరారు. కేసులు పెడితే పెడితే తాము మరింత బలంగా మారతామని, భయపడే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు సొంత ఊరి నుంచే రాజకీయాల్లో ఎదిగానన్న అక్కసుతోనే ప్రతిసారి అధికారంలోకి వచ్చినప్పుడు తనను జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు. 2014-19 మధ్య కాలంలో తనపై 72 కేసులు పెట్టారని గుర్తు చేశారు. చిత్తూరు జిల్లా డిస్ట్రిక్ట్ జైలు మొదలు అనేక సబ్ జైళ్లలో నెలలపాటు నిర్బంధించారని విమర్శించారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు సొంత ఊరి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసినందుకే తన కుమారుడిపై 10 కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థి నాయకుడిగా ఎదిగాడనే కారణంతో హర్షిత్ రెడ్డిపై కూడా కేసులు నమోదు చేయించారని మండిపడ్డారు. వైఎస్ రాజారెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి... ఒకే కుటుంబంలోని మూడు తరాల నాయకుల వద్ద ప్రియ శిష్యుడిగా కొనసాగానని చెవిరెడ్డి పేర్కొన్నారు. తాను ఓ సైనికుడిగా వైఎస్ కుటుంబానికి అంకితమై ఉన్నానని చెప్పారు. ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొండిగా నిలబడి ఎదుర్కోవడమే వైఎస్ కుటుంబం నుంచి నేర్చుకున్న విలువ అని స్పష్టం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా, అసత్యపు ప్రచారాలతో ఎంత అవమానించినా, ఎంత మంది ఒక్కటై దాడులు చేసినా తట్టుకుని నిలబడే స్థైర్యాన్ని తమ నాయకుడు జగనన్నను దగ్గరగా చూసి నేర్చుకున్నానని చెవిరెడ్డి వ్యాఖ్యానించారు.

# జంతువుల కొవ్వు లేదన్నాక మౌనమా

## చంద్రబాబు, పవన్ తీరుపై మండిపడ్డ అంబటి రాంబాబు



అమరావతి (తెలుగోడు), జనవరి 30 : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ నివేదిక వెలువడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మౌనం పాటించడంపై వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. సిట్ రిపోర్టు వచ్చాక ఇంతవరకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంపై విషం చిమ్మిన నీచులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అంటూ అంబటి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు పూర్తిగా చెంచాగా మారిపోయారని, సొంత పార్టీ నడుపుతున్నానన్న సంగతే మర్చిపోయారని ఎద్దేవా చేశారు. వెంకటేశ్వర స్వామి ప్రతిష్టకు భంగం కలిగేలా వీరిద్దరూ వ్యవహరించారని ఆరోపించారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అనుచిత వ్యాఖ్యలు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. అయోధ్యకు పంపిన లడ్డూలో కూడా జంతువుల కొవ్వు ఉందంటూ పవన్ కళ్యాణ్ తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇలాంటి విష ప్రచారం చేయడం ధర్మమా అని ప్రశ్నించారు అంబటి.. అసలు శాంపిల్స్ తీసిన ట్యాంకర్లు కూటమి ప్రభుత్వ హయాంలోనే వచ్చాయని, చంద్రబాబు సీఎం అయిన నెల రోజుల తర్వాత వచ్చిన ట్యాంకర్లలోనే శాంపిల్స్ తీసినట్లు ల్యాబ్ రిపోర్టులు స్పష్టంగా చెబుతున్నాయని అంబటి తెలిపారు. వాటిల్లో జంతువుల కొవ్వు కలవలేదని నివేదికలు తేల్చినా, వైసీపీపై నిందలు వేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో వాస్తవాలేంటో సీబీఐ తేల్చిందని, అయినప్పటికీ తప్పుడు ప్రచారాలు ఆపడం లేదని మండిపడ్డారు. హర్ష్ డెయిరీ పేరుతో బోలేబాబా ఎంటరైనది కూడా చంద్రబాబు హయాంలోనేనని గుర్తు చేశారు. వైవీ సుబ్బారెడ్డి తప్పు చేసి ఉంటే ఆయన పేరు ఛార్జిషీట్‌లో ఎందుకు లేదని ప్రశ్నించారు అంబటి.. చంద్రబాబుకు ఇప్పటికీ బుద్ధి రాలేదని, లడ్డూకి పంగనామాలు పెట్టి మార్ఫింగ్ ఫోటోలు సృష్టించారని ఆరోపించారు. టీటీడీ ఛైర్మన్ కొండ మీద కూర్చుని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని, కొందరు అధికారులు కూడా దైవం దగ్గర అపచారానికి పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. శ్యామలరావు, వెంకన్న చౌదరి లాంటి వారికి తగిన గుణపాఠం చెప్పే సమయం దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. చంద్రబాబు మోజేతి నీళ్లు తాగుతూ ఇష్టానుసారం వ్యవహరించే వారిని వదిలిపెట్టేదే లేదని అన్నారు. లడ్డూ వ్యవహారంలో ప్రజలకు వాస్తవాలు తెలిసిపోయాయని, సిట్ రిపోర్టు వచ్చిన తర్వాత చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వాళ్ల నోర్లు ఎందుకు మూత పడ్డాయో చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ నిజమైన రాజకీయ నాయకుడిగా మారితేనే మంచిదని హితవు పలికారు మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు..

# పంచాయతీ పీఠంపై కన్ను

- ముగియనున్న సర్పంచుల పదవీకాలం..ఆశావహుల్లో ఆశలు ..
- వైసీపీ తరపున ముందంజలో పొరకల రమణ పేరు .
- బీసీలకు అవకాశం వస్తే రమణకు మార్గం సులువు.
- ఓసీ జనరల్‌కు వస్తే ఇతర ఆశావహుల ఎంట్రీ..?
- మళ్లీ ఎస్టీలకే అవకాశం వస్తే బరిలోకి రమేష్ నాయక్ కుటుంబం..?



పొరకల రమణ.. నల్లమాడ

నల్లమాడ (తెలుగోడు), జనవరి 30 : ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ముగింపు దశకు చేరుకోవడంతో నల్లమాడ పంచాయతీలో రాజకీయ వేడి మొదలైంది. రాబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అధికార, ప్రతిపక్ష పార్టీల్లో ఆశావహులు ఇప్పటికే అంతర్గతంగా ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. ముఖ్యంగా నల్లమాడ పంచాయతీ సర్పంచ్ సీటుపై రిజర్వేషన్ ఏ వర్గానికి వస్తుందన్న అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా కొన సాగుతోంది. నల్లమాడ పంచాయతీ వైసీపీ మద్దతుదారుడిగా పొరకల రమణ పేరు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. గత రెండు ఎన్నికల్లో ఎస్టీలకు అవకాశం రావడంతో ఈసారి బీసీ లేదా ఓసీ జనరల్‌కు రిజర్వేషన్ వచ్చే అవకాశాలపై అంచనాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వైసీపీ తరపున పొరకల రమణ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశముందని నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై పొరకల రమణ కూడా పార్టీ మద్దతు కోరుతూ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని కలిసి తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు సమాచారం. బీసీలకు రిజర్వేషన్ వస్తే వైసీపీ తరపున పొరకల రమణకు పంచాయతీ పోరులో అవకాశం దక్కడం సులువవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఓసీ జనరల్‌కు రిజర్వేషన్ వస్తే రెడ్డి సామాజిక వర్గం నుంచి మరికొందరు ఆశావహులు సర్పంచ్ పోటీకి ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని చర్చ జరుగుతోంది. ఓసీ జనరల్ అయినప్పటికీ తానే పోటీ చేస్తానని పొరకల రమణ చెబుతున్నా, పార్టీ అధికారికంగా అవకాశం కల్పిస్తుందా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇదే సమయంలో ఒకవేళ మళ్లీ ఎస్టీలకే రిజర్వేషన్ వస్తే దుంగావత్ రమేష్ నాయక్ కుటుంబం నుంచి వైసీపీ మద్దతుతో అభ్యర్థి బరిలోకి దిగే అవకాశం ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు నల్లమాడ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ తరపున ఎవరు పోటీలోకి వస్తారన్నది ఇంకా స్పష్టత రాలేదు. మరీ ముఖ్యంగా నల్లమాడ మండల కేంద్రం కావడంతో నల్లమాడ పంచాయతీనీ ఎలాగైనా కైవసం చేసుకోవాలని ప్రధాన పార్టీలు ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పంచాయతీ పోరుకు టిడిపి, వైసిపి అభ్యర్థులకు ఒక్కొక్కరికి సుమారు 50 లక్షలకు పైగా ఖర్చు వచ్చే అవకాశం లేకపోలేదు. దీంతో డబ్బు పరంగా కూడా వెనకాడని అభ్యర్థులకే ఇరు పార్టీలు సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తాయి. ఖర్చుకు వెనకాడని వారే బరిలో వుంటారు. మొత్తంగా సర్పంచుల పదవీకాలం ముగిసిన అనంతరం ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు ఎప్పుడు నోటిఫికేషన్ జారీ చేస్తుందన్నదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. పదవ తరగతి పరీక్షల అనంతరం ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతుందా లేదా అన్నది తేలాల్సి ఉంది. అప్పటివరకు నల్లమాడ పంచాయతీ రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారనున్నాయి.

# లడ్డూలో కల్తీ నెయ్యి

(మొదటి పేజి (తరువాయి))

అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జంతు కొవ్వులు, పంది కొవ్వులు మిక్స్ చేశారని ఆరోపించిన విషయం సుప్రీంకోర్టు ఆదేశాలతో సిట్ దర్యాప్తుకు సంబంధించినది. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం సిట్ నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. అయితే ఇందులో జంతు కొవ్వులు లేవని స్పష్టంగా పేర్కొనబడలేదు. దీనిని ప్రస్తావిస్తూ వైసీపీ అధికార కూటమిపై వ్యతిరేక ధార వేసింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సీబీఐ ఛార్జిషీట్‌పై స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "లడ్డూల తయారీలో ప్రాణాంతక రసాయనాలు ఉపయోగించబడ్డాయి. కల్తీ నెయ్యితోనే 20 కోట్ల లడ్డూలు తయారయ్యాయి. నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ జరిగిందని" ఆయన పేర్కొన్నారు. ముందస్తుగా టీటీడీ ఛైర్మన్, ముఠామేస్త్రి సహకారం లేకుండా ఈ ప్రక్రియ జరగలేదని, మాజీ సీఎం జగన్‌పై నేరుగా విమర్శలు గుప్పించారు. అలాగే, వైవీ సుబ్బారెడ్డి పీఏ ఖాతాలో కోట్లు ఎలా వచ్చాయో, ఆ డబ్బులు ఎక్కడకు వెళ్లాయో సీబీఐ వెల్లడించాలంటూ కొత్త డిమాండ్ చేశారు. బీఆర్ నాయుడు కల్తీ నెయ్యి అక్రమాల వెనుక ఉన్న వ్యక్తుల పేర్లను సీబీఐ బయటపెట్టాలని, గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రాకపోతే ఈ దందా ఇప్పటికీ కొనసాగుతుందని హెచ్చరించారు. నెయ్యిలో జంతు కొవ్వులు ఉన్నట్లు సీబీఐ ఛార్జిషీట్‌లో లేనప్పటికీ, బీఆర్ నాయుడు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చాంశంగా మారాయి.

# నిర్మలా సీతారామన్ రికార్డు

(మొదటి పేజి (తరువాయి))

బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం, భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982-84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009-12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇప్పుడు తొమ్మిదోసారి నిర్మలమ్మ బడ్జెట్‌తో ముందుకు రానున్నరు. ఈ మూడేళ్లు ఆమె ఆర్థికమంత్రిగాకొనసాగితే రికార్డు సృష్టించడం ఖాయం.

# దుష్ప్రచారాలను తిప్పి కొడదాం

(మొదటి పేజి (తరువాయి))

టీడీపీ నేతలు ఎవరూ అలగవద్దని... సమస్యలను కూర్చొని చర్చించుకుందామని సూచించారు. తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. మరోవైపు కాకినాడలో పర్యటించిన మంత్రి లోకేశ్.. జేఎన్టీయూ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. 'హలో లోకేశ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు.. లోకేశ్ ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగ్గా.. లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడూ బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తన ఎంబీఏ చదువులో 90? అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100? అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించి, వారి సందేహాలను తీర్చారు మంత్రి లోకేశ్.

# వైసీపీపై నిందలు

(మొదటి పేజి (తరువాయి))

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, అలాగే పార్టీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిపై ఎలాంటి నేరారోపణలు లేవని స్పష్టంగా పేర్కొన్నారు. అయినప్పటికీ వారి ఫోటోలను ఉపయోగించి, భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తూ, నేతల ప్రతిష్టకు భంగం కలిగించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని లేళ్ల అప్పిరెడ్డి ఆరోపించారు. ఇలాంటి చర్యలు రాష్ట్రంలో శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తప్పుడు ప్రచారం చేస్తూ పరువు నష్టం కలిగించే ఫ్లెక్సీలను డిజైన్ చేసిన వారు, ప్రింట్ చేసిన వారు, వాటికి నిధులు సమకూర్చిన వారు, రవాణా చేసిన వారు, అలాగే ఏర్పాటు చేసిన వారందరిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డీజీపీని లేఖలో కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వైయస్సార్ సీపీ డిమాండ్ చేసింది.

# భవిష్యత్‌పై అవగాహన అవసరం

(మొదటి పేజి (తరువాయి))

ఈ కేంద్రానికి సంబంధించిన ప్రాజెక్టు వివరాలు, అమలు విధానాలను అధికారులు సీఎంకు వివరించారు. ముఖ్యమంత్రి తన పర్యటనలో సాగునీటి వనరుల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను కూడా పరిశీలించారు. ప్రభుత్వం చేపడుతున్న నీటి వనరుల అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో చర్చలు జరిపారు. పనులు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం, సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యటన ముగింపులో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల స్థితిగతులను అధికారులు సీఎంకు వివరించారు. నిర్ణయించిన పనుల అమలులో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీఎం పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రశంసలు కాదు.. పనిపై శ్రద్ధ

(మొదటి పేజి (తరువాయి))

హెచ్చరించారు. ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు తావులేకుండా నిబంధనల మేరకు మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పనిలో అలసత్వాన్ని అస్సలు సహించబోమని మరోసారి స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా పూర్తి చేశామని పవన్ కల్యాణ్ తెలిపారు. ఒకేసారి దాదాపు 10 వేల మందికి ప్రమోషన్లు కల్పించడం ద్వారా ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకున్నామన్నారు. అధికారులు పొందిన ఈ సంతోషం ప్రజల్లోనూ కనిపించాలన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో ఎంపీడీవోపై దాడి ఘటన చోటుచేసుకున్నప్పుడు స్వయంగా అక్కడికి వెళ్లి భరోసా ఇచ్చామని గుర్తు చేశారు. అధికారులు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కష్టపడుతోందని పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పెద్దల మద్దతు కూడగట్టి నిధులు సాధిస్తున్నామని చెప్పారు. ఆ కష్టానికి సార్థకత చేకూరేలా అధికారులు సమర్థంగా పని చేయాలని కోరారు. ప్రజల సంక్షేమం, సంతోషమే లక్ష్యంగా పని చేయాలని, కూటమి ప్రభుత్వ సంకల్పానికి అధికారులు పూర్తి స్థాయిలో తోడుగా నిలవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.



పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

# పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*ఎదురూరులో పశు ఆరోగ్య శిబిరం ..*
*పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ రమేష్ రెడ్డి*

**పామిడి (తెలుగోడు), జనవరి 30 :**
రైతులు పశు ఆరోగ్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ డైరెక్టర్, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిదిలోని ఎదురూరు గ్రామంలో శుక్రవారం పశు ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. శిభిరంలో 98 దూడలకు, 3480 గొర్రెలకు నట్టల నివారణ మందులను తాపించి పశువులకు చూడి పరీక్షలు, కట్టని పశువులను పరీక్షించి వైద్యాన్ని అందించారు. పశు ఆరోగ్య శిభిరాన్ని పర్యవేక్షించిన పశుసంవర్ధకశాఖ డైరెక్టర్, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాడి రైతుల కోసం ఈనెల 19 నుండి 31 వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత పశువైద్యశిబిరాలను నిర్వహిస్తూ పశువులకు ఉచిత చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, టీకాలను అందించటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో పశువుల ఆరోగ్య సంరక్షణ, పాడి రైతుల ఆర్థిక సాధికారతే లక్ష్యం అన్నారు. ఈకార్యక్రమంలో అనంతపురం డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమేష్ రెడ్డి, పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఉషాకిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పంపనూరులో అఘోర పాశుపత సంపుటీకరణ రుద్రహోమం

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 30 :**
మండల పరిధిలోని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శని త్రయోదశి పర్వదిన ం సందర్భంగా అఘోర పాశుపత సంపుటీకరణ రుద్రహోమము నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**పాశుపత హోమ విశేషం..**

ప్రతి మానవుని జీవిత చక్రంలో అనేక సందర్భాలలో పూర్వజన్మ సుకృతము ద్వారా జాతక చక్రంతో గోచార రీత్యా సంభవించు ఏలినాటి శని, అష్టమ శని, జన్మ శని దోష నివారణకు జాతక చక్రంతో జన్మ లగ్నరీత్యా శత్రు నీచ అశుభస్థానాలలో శనిసంచారం వలన కలుగు దోషములు శని మహాదశ శని అంతర్దశలలో కలుగు సమస్యల ప్రభావాన్ని నివారించేందుకు సకల రోగ వ్యాధి కలహ రుణ బాధ కర్మ విమోచనకు సకల విధ శాంతి చేకూరుటకు శనీశ్వరుని అనుగ్రహం కోరుతూ పరమశివుని ప్రీతికి కల్పోక్త ప్రకాంంగా అఘోర పాశుపత మంత్ర సంపుటీకరణ రుద్ర హోమం నిర్వహిస్తే శాంతి చేకూరుతుందని పండితులు చెబుతారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం పంపనూరు ఆలయంలో ఈ హోమము నిర్వహిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో బాబు ఆలయ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి పాలకమండలి సభ్యులు కార్తికేయ గోశాల అన్నదాన కమిటీ సభ్యులు సంయుక్తంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం 7:30 గంటలకు హోమం ప్రారంభమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ హోమ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు రు.1999 చెల్లించాలని నిర్వాహకులు తెలిపారు. హోమంలో పాల్గొన్న భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి హాజరుకావాలని తెలిపారు




గాంధీ చౌక్ వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న సిపిఎం నాయకులు కార్యకర్తలు

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణకు సిపిఎం ప్రతిజ్ఞ

**గుత్తి (తెలుగోడు), జనవరి 30 :**
పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది తర్వాత ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి నిర్మల మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో గ్రామీణ పేదలకు రైతులకు కూలీలకు అండగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి అందరితో కలిసి పోరాడుతామని గ్రామీణ పేదలమైన మనకు పని హక్కును కల్పించిన గ్రామీణ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం ఈ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించింది గ్రామంలో అభివృద్ధికి తోడ్పడింది పురుషులతో పాటు మహిళలకు సమాన వేతనం ఇచ్చింది వికలాంగులకు పనులు కల్పించింది పని ప్రదేశాల్లో కనీస వసతులు ఏర్పాటు చేసింది శ్రమకు గౌరవాన్ని ఇచ్చింది వ్యవసాయ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి తోడ్పడింది ఇప్పుడు వచ్చిన విబి జిరాంజి చట్టం పేదలకు పని హక్కును కాల రాసిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాము ఈ చట్టం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పర్యవేక్షణకు ఉద్యమిస్తామని గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30వ తేదీన అందరూ ఎదుట ప్రతిజ్ఞ చేస్తున్నాము . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం కార్యకర్తలు చందు వన్నూరమ్మ ఊర్మిళ సావిత్రి నారాయణస్వామి బాలగిరి రాము తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న ఇద్దరి అరెస్ట్

*గంజాయి ఎమ్మెల్యే స్టిక్కర్ స్వాధీనం.. సిఐ శ్రీనివాసులు..*

**యాడికి (తెలుగోడు), జనవరి 30 :**
యాడికి మండల పరిధి పరిధిలోని కోన రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో శుక్రవారం చిన్న చిన్న గంజాయి పొట్లాలు అమ్మటానికి ప్రయత్నించిన గుత్తి గ్రామానికి చెందిన అజయ్ రాజ్ , ఆదిత్యను అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. వారి నుంచి గంజాయితోపాటు ఎమ్మెల్యే స్టిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఆదేశానుసారం మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా గ్రామ రెవెన్యూ అధికారి సహకారంతో సి ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి వీరిని అరెస్టు చేశారు. వీరిపై గుత్తి పోలీస్టేషన్లో పలు కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన్న వారిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని ఆయన అన్నారు.





స్వాధీనం చేసుకున్న గంజాయి . వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసులు

# భాగవత సప్తాహం, మోక్ష ప్రాప్తికి సోపానం

**మానవ సేవే మాధవసేవ..**
**డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి..**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 30 :**
భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని, మానవ సేవయే మాధవ సేవయని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమం నందు శుక్రవారం భాగవత సప్తాహం కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాగవతులు రాఘవరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవయని, పరుల సేవయే మరమాత్ముని సేవయని, ప్రార్థించే పెదాల కంటే సేవ చేసే చేతులు మిన్నయని తెలిపారు. శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు అనురాధమ్మను, జయ లక్ష్మమ్మను ఆయన అభినందించారు. ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడని, అశాంతితో అలమటిస్తున్న నేటి మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మికవేత్తలతో సంభాషణలు ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. రామాయణం, మహాభారతం మహాభాగవతం మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలు అన్నారు. రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం, మహాభారతం ధర్మార్థ, కామ, మోక్షాలను వివరించే ధర్మశాస్త్రం కాగా, మహాభాగవతం శ్రీమన్నారాయణని దశావతారాల వర్ణన వైభవమే మహాభాగవతం అన్నారు. ధృవుడు, ప్రహ్లాదుడు, అంబరీష్యుడు, ముచి కుందుడు, కుచేలుడు తదితర భాగవతుల కథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే మోక్ష శాస్త్రం భాగవతం అని, భాగవతాన్ని భక్తితో చదివినా, విన్నా ముఖ్య ప్రాప్తి కలుగుతుందని ప్రతీతియని, కలియుగ ఆరంభంలో గంగానదీ తీరాన శు కమహర్షి అధ్యక్షతన భాగవత సప్తహాన్ని నిర్వహించి పరీక్షిత్తు మహారాజు మోక్షప్రాప్తి పొందాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. అటువంటి పవిత్రమైన కార్యక్రమాన్ని దంతలపల్లి భాగవత భక్త సమాజం వారు తాడిపత్రిలోని శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో నిర్వహించడం సంతోషదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగవత భక్త సమాజం మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, అర్చకులు శివ స్వామి, భాగవతులు శ్రీనివాసులు నాయుడు, సుధాకర్ నాయుడు, గంగాధర స్వామి, నాగిరెడ్డి, నజీర్, అమర్నాథ్ రెడ్డి, వెంకటేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి

# నయన మనోహరం అమ్మవారి అలంకరణ

**ఆహ్లాద భరితంగా సాగిన అవధానం..**

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), జనవరి 30 :**
నగరంలోని శాందోనగర్ శ్రీ శృంగేరి శంకర మఠంలో వజ్రోత్సవ భారతి, ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం శ్రీ శారద పరమేశ్వరి అమ్మవారి అలంకరణ నయన మనోహరంగా చేశారు. మూల విగ్రహాలకు అభిషేకాలు, యాగశాలలో గణపతి పూజ రుద్రాభిషేకం రుద్ర హోమం, చండీ హోమం ను పండితులు సోమశేఖర్ ఆధ్వర్యంలో పూర్ణాహుతిని నిర్వహించారు. ప్రాంగణంలో అవధానం తాత సందీప్ శర్మ, జయలక్ష్మి, సంకీర్త్య శర్మ, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదున్నర వరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో కొలువైన చంద్రమౌళేశ్వర స్వామి, ఆదిశంకరాచార్యులు, శారద పరమేశ్వరి మాత, ఆదిదేవుడు గణపతికి అర్చకులు రామకృష్ణ మార్తాండా నరసింహ, అభిషేకాలు ప్రత్యేక అలంకరణ చేశారు. మహా మంగళ హారతి అనంతరం భక్తాదులకు బ్రాంచ్ హెడ్ సత్య ప్రసాద్ , మేనేజర్ మోహన్ రావు, ప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో అనిల్ కుమార్, సంస్కృత ఆచార్యులు ప్రపుల్ల, సిబ్బంది రామాంజి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అలంకరణలో శ్రీ శారద పరమేశ్వరి చంద్రమౌళీశ్వర స్వామి

# వైజ్ఞానిక ప్రదర్శనలతోనే విద్యార్థుల్లో సృజనాత్మ శక్తి

**శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్‌లో సైన్స్ ఎక్స్పో..**
**డిటి మధుసూదన్,**
**టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, ఎస్ఐ శివ..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 30 :**
విద్య వైజ్ఞానిక ప్రదర్శనలతోనే విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరుగుతుందని డిప్యూటీ తహసిల్దార్ మధుసూదనరావు,టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున ఎస్ఐ శివ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బెళుగుప్ప లోని శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ హై స్కూల్ లో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు,హెచ్ఎం సుమ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్పో( విద్య వైజ్ఞానిక ప్రదర్శన ) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, టీడీపీ జిల్లా నాయకుల మల్లికార్జున,ఎస్ఐ శివ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో సైన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల్లోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బెళుగుప్ప లోని ప్రైవేట్ పాఠశాలలు ప్రతి ఏటా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారన్నారు. సైన్స్ ప్రాజెక్టులు చేయడం ద్వారా విద్యార్థుల్లో ఆలోచనలతోపాటు, ప్రయోగాల పై మక్కువ పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నతమైన ఆలోచనలతో చదివి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు సైన్స్, సోషియల్, గణితం పాఠ్యాంశాలకు సంబంధించిన సుమారు 200 ప్రాజెక్టులను వారు పరిశీలించారు. విద్యార్థులు ప్రాజెక్టులతోపాటు వాటి వివరణ కూడా చాలా అద్భుతంగా వివరించారు. అనంతరం సైన్స్ ప్రాజెక్టులను అద్భుతంగా తయారుచేసి వివరించిన విద్యార్థులను గుర్తించి వారికి బహుమతులను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, టీడీపీ జిల్లా నాయకుల మల్లికార్జున, ఎస్ఐ శివ, కరస్పాండెంట్ శ్రీనివాసులు, హెచ్ఎం సుమ, కళ్యాణదుర్గం శ్రీ రత్నాకర్ బాలవిహార్ కరస్పాండెంట్ శివలింగారెడ్డి, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, విశ్రాంతి ఉపాధ్యాయులు పర్వతన్న, సిరిపురం నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ హైస్కూల్లో సైన్స్ ఎక్స్పోను ప్రారంభిస్తున్న డిటి మధుసూదన్ రావు, టిడిపి జిల్లా నాయకుల మల్లికార్జున, ఎస్ఐ శివ, కరస్పాండెంట్ శ్రీనివాసులు



సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న డిటి మధుసూదన్ రావు, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, ఎస్ఐ శివ.

# అర్జీదారులకు వందశాతం న్యాయం

**అర్జీదారులు, బాధితులు, సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు..**
**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు..**

**కనేకల్ (తెలుగోడు), జనవరి 30 :**
సమస్యలు ఉన్న ప్రతి అర్జీదారుడికి కూటమి ప్రభుత్వం100 శాతం న్యాయం చేస్తుందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ ఏదైతే కూటమి ప్రభుత్వంలో సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నారో ఆ సమస్య పరిష్కారాన్ని వందకు వందశాతం పరిష్కారం కూటమి ప్రభుత్వం చూపుతుందని ఈ బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్జీల పరిష్కారంపై అధికారులకు ఆయన హితోపదేశం చేశారు. మీకు వచ్చిన అర్జీని మరో అధికారికి పంపించి పరిష్కారం చేశామంటే అది సరైన నిర్ణయం కాదని సూచించారు. అర్జీదారుడు ఆశించిన విధంగా సమస్య పరిష్కరించినప్పుడే అది నాణ్యమైన పరిష్కారం అవుతుందన్నారు. పిజిఆర్ఎస్ విధానం ద్వారా ఈ అర్జీలను సంబంధిత ఉన్నతాధికారులు కూడా చూసుకోవడానికి వీలుగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎవరి శాఖలకు సంబంధించిన అర్జీలను వారు పరిశీలించి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అప్పుడే ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందనీ, ప్రజలు కూడా, బాధితులు సంతోషపడతారన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రజాదర్బాల్లో 523 అర్జీలు స్వీకరించగా అందులో 73 శాతం పరిష్కరింపబడ్డాయని, ప్రోగ్రెస్ లో 125 ఉండగా వివిధ కారణాల వలన ఏడు పెండింగ్లో ఉంచడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ విధానంలో త్వరగా సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించేలా అధికారులు నమ్మకంతో పనిచేయాలన్నారు. లబ్ధి దారులు వ్యక్తిగత సమస్యలతో పాటు నూతన పెన్షన్, ఇళ్ల పట్టాలు, విద్యుత్ సమస్యలు, తాగునీటి సమస్య, సిసి రోడ్లు, మౌలిక సదుపాయాలు విద్య, వైద్యం సమస్యలు, రహదారి సమస్యలు తదితర సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య,ఎంపీడీవో జయసింహారెడ్డి, నాతో పాటు అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏ.వన్నారెడ్డి,ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజ్,జిల్లా ఉపాధ్యక్షుడు లాలేప్ప, మాజీ టిడిపి కన్వీనర్ సుదర్శన్, చెరువు సంఘం అధ్యక్షుడు బిటి రమేష్, కనేకల్ మాజీ సర్పంచ్ ఫక్రుద్దీన్ సాహెబ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ కె. మల్లికార్జున, రూరల్ బ్యాంక్ అధ్యక్షుడు నాగార్జున, ఆదర్శ బ్యాంక్ అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా, వేలూరి మరియప్ప, హనుమాపురం సర్పంచ్ జయరాం చౌదరి, చాంద్ తదితరులు పాల్గొన్నారు.




ప్రజా దర్బార్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు



ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు



కుష్ఠువ్యాధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# కుష్టువ్యాధిపై అవగాహన

**పామిడి (తెలుగోడు), జనవరి 30 :**
మండల పరిదిలోని గజరాంపల్లి సచివాలయంలో శుక్రవారం కుష్ఠువ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, కనురెప్పలు రాలిపోవటం, కాళ్ళకు చెప్పులు జారిపోవటం,చేతులతో వస్తువులను గట్టిగా పట్టుకోలేకపోవటం కుష్ట వ్యాధి లక్షణాలు అన్నారు. కుష్ట వ్యాధి ఎలా సంక్రమిస్తుంది.. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. వైద్యసేవలపై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంఎల్ హెచ్పీ సరస్వతీ, ఏఎన్ఎం నాగమునేశ్వరి, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, స్వరూప, పంచాయతీ కార్యదర్శి రాము, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా ఖాదర్ బాషా

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 30 :**
తెలుగుదేశం పార్టీ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా చిక్కేపల్లి ఖాదర్ బాషా మరోమారు నియమితులైనారు. పట్టణ మైనారిటీ అధ్యక్షుడిగా షేక్ ఇమాంహుస్సేన్ నియామకం జరిగినది. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వీరి మీద అనేక దాడులు జరిగాయని, అక్రమ కేసులు బనాయించినా వారు భయపడక జేసీ కుటుంబం మీద ప్రేమతో, తెలుగుదేశం పార్టీ మీద అభిమానంతో పోరాడినందుకు శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ గుర్తించి ఇద్దరికీ ముఖ్యమైన పదవులను ఇవ్వడం జరిగింది. జేసీ కుటుంబానికి మైనారిటీల మీద ఉన్న ప్రేమ, అభిమానాలే ముఖ్యమైన ఈ రెండు పదవులను ముస్లిం మైనారిటీ వర్గానికి ఇవ్వడం ఇందుకు నిదర్శనం.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**కనేకల్ (తెలుగోడు), జనవరి 30 :**
ఫిబ్రవరి ఒకటో తేదీ శ్రీ చిక్కనేశ్వర స్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహించే కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బెంగళూరుకు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి వారు తెలియజేశారు. పిల్లలకు పెద్దలకు వృద్ధులకు నిపుణులైన కంటి వైద్యుల చేత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగానే బెంగళూరులోని మా వైద్యశాలలో శాస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. కంటి సమస్యలు ఉన్నవారికి ఉచిత లెన్స్ అమెరిక సౌకర్యాలు కూడా కల్పిస్తామని ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచిత భోజనము వైద్య సహకారాలు అందిస్తామన్నారు. వైద్య పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండేసి జిరాక్స్ కాపీలు, రెండు ఫోటోలు తమ వెంట తీసుకురావాలన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి మరల వారి ప్రాంతంలోనే వసంత భక్తులతో బస్సు ద్వారా తీసుకొస్తామన్నారు. అందరికీ కంటిచూపు రక్షంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని యాజమాన్యం కోరింది.

# కేజీబీవీలో కుష్ఠువ్యాధిపై అవగాహన కార్యక్రమం

*టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున..*

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 30 :**
బెళుగుప్ప కేజీబీవీలో శుక్రవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కుష్ట వ్యాధిపై స్పర్శ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు గ్రామాలలో కుష్టు వ్యాధిపై సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కుష్టు వ్యాధి, కుష్టువ్యాదిగ్రస్తుల పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని విద్యార్థినులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. వ్యాధి వ్యాప్తి పై నివారణ మార్గాలు మరియు ఎండిటి చికిత్స ప్రాముఖ్యతపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కుష్టి వ్యాధిపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు అందులో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓడి నీలకంఠ, సూపర్వైజర్ వెంకటరమణ, సిహెచ్ఓ పద్మావతి, పిహెచ్ఎన్ సరోజ, ఇంచార్జ్ ఎస్ఓ, ఏఎన్ఎం రాధమ్మ,భారతి, యం యల్ హెచ్ పి భవాని హెల్త్ అసిస్టెంట్ అజయ్ గోవిందు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు మల్లికార్జున కుష్ఠ వ్యాధిపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



స్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

## శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి గజ వాహనోత్సవం, తిరువీధి ఉత్సవం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 30 :**
అమరాపురంలో వెలసిన శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు శుక్రవారం శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి అభిషేకం, తిరు వీధి ఉత్సవం, గజ వాహనోత్సవం వివిధ రకాల పూజలు వైభవంగా ప్రధాన అర్చకులు శ్రీనిధి భట్టాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పూలతో అలంకరణ చేసి మహా మంగళ హారతి, తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.. గజ వాహనోత్సవం వైభవంగా నిర్వహించారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవాల ఊసేదీ!

**నేటితో ముగింపు.**
**అవగాహన కార్యక్రమాలే కరువు..**

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 30 :**
జనవరి 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించాల్సిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు బత్తలపల్లిలో ఎక్కడా కనిపించడంలేదు. రహదారి ప్రమాదాల నివారణ, వాహనదారుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించాల్సిన ఈ మాసోత్సవాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణాశాఖ, పోలీస్ శాఖ, ఆర్అండ్బీ, వైద్య శాఖలు సమన్వయంతో హెల్మెట్ వాడకం, సీటు బెల్ట్ ధరించడం, మద్యం మత్తులో వాహనాలు నడపకూడదనే అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ర్యాలీలు, పాఠశాలల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉన్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించలేదని స్థానికులు వాపోతున్నారు. ఏదైనా రహదారి ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావుడిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం తప్ప, మాసోత్సవాల సమయంలో ముందస్తు చర్యలు తీసుకోకపోవడం గమనార్హమని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీని వల్ల రోడ్డు ప్రమాదాల తగ్గింపు లక్ష్యం నీరుగారుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ఉద్దేశాన్ని గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించాలని వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.



తహసీల్దార్ షేక్షావలికి వినతిపత్రం అందిస్తున్న ఎస్టియూ నాయకులు

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**తహసీల్దార్కు వినతిపత్రం ..**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 30 :**
పిఆర్సి కమిటీ ఏర్పాటు, ఐ.ఆర్. మంజూరు, బకాయిల చెల్లింపు, సిపిఎస్ రద్దు, తదితర మేనిఫెస్టో లు ఇచ్చిన హామీలను అమలు పరచాలని కోరుతూ శుక్రవారం ఎస్.టి.యు. నాయకులు తహసీల్దార్ షేక్షావలి కి వినతిపత్రం అందించారు. దశల వారి పోరాటంలో భాగంగా మొదటి కార్యక్రమాన్ని శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో రోళ్ల మండలం తహసిల్దార్ షేక్షవాలి కి ఉపాధ్యాయులు శ్రీ సత్య సాయి జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బి. ఆనంద్ కుమార్, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ తిప్పేస్వామి,రోళ్ల మండలం అధ్యక్షులు హరి కుమార్,ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ,ఇక్బాల్,రోళ్ల మండలం ఉపాధ్యాయలు మహేష్ బాబు,వనజమ్మ, మురళి,చంద్రమౌళి,పీడీ గీతాంజలి, కోదండపాణి వినతిపత్రం సమర్పించారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

**జాతీయ రోడ్డు భద్రత మాసోక్సత్సవాలు ముగింపు..**
**జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్..**

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 30 :**
రోడ్డు భద్రత అందరి బాధ్యతని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం పుట్టపర్తి ఆర్టీసీ డిపోలో రోడ్ సేఫ్టీ మీటింగ్, జిల్లా ప్రమాద రహిత డ్రైవర్ల అభినందన సభ నిర్వహించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. రహదారులపై చిన్న నిర్లక్ష్యం కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాదాలను నియంత్రించవచ్చని స్పష్టం చేశారు.
ఆర్టీసీ డ్రైవర్ల సేవలను ప్రశంసిస్తూ, ప్రజల్లో ఆర్టీసీ డ్రైవర్లపై ప్రత్యేక



జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ను సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

విశ్వాసం ఉందన్నారు. ఆలస్యం జరిగినా ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేరుస్తారనే నమ్మకంతోనే ప్రజలు ఆర్టీసీని ఎంచుకుంటున్నారని తెలిపారు. ప్రైవేట్ బస్సులకు ధీటుగా ఆర్టీసీలో ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, డ్రైవర్లకు అందిస్తున్న నాణ్యమైన శిక్షణ వల్లే రహదారి ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. డ్రైవర్లు ఆరోగ్యంగా, ప్రశాంతంగా ఉన్నప్పుడే ప్రయాణికుల భద్రత సాధ్యమని అన్నారు.
రోడ్డు ప్రమాదాల నివారణకు వేగ నియంత్రణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.
ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ముగ్గురు ఉత్తమ ప్రమాద రహిత డ్రైవర్లు, ఆరు డిపోల నుంచి ఎంపికైన 18 మంది ప్రమాద రహిత డ్రైవర్లను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లను అభినందించారు. అనంతరం ఆర్డీఓ డిపో మేనేజర్ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, డిపో మేనేజర్ ఇనాయతుల్లా, ఆరు డిపోల మేనేజర్లు, ట్రాఫిక్ మెకానికల్ ఇన్చార్జులు, డ్రైవర్లు, మెకానికల్ సిబ్బంది, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# మీ ఉడుత ఊపులకు తెలుగుదేశం పార్టీ భయపడదు

**అభివృద్ధి సంక్షేమ గురించి మీరా మాట్లాడేది..**
**వైకాపా నాయకులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుంది..**
**చౌకబారు విమర్శలు మానుకోండి..**
**టిడిపి నాయకులు ..**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 30 :**
మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి అహర్నిశలు కృషి చేస్తున్న శాసన సభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎంఎస్ రాజుని వైకాపా నాయకులు విమర్శించడం పట్ల మండల టిడిపి నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ భరత్ తీవ్రస్థాయిలో ఖండించారు. శుక్రవారం స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో మడకశిర నియోజకవర్గంలో అవినీతి కంపుకోటదని కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుంటే అది చూసి ఓర్వలేక నియోజకవర్గంలోని ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ వైపే ఉంటారని ప్రజల్లో విలువలు కోల్పోతామని కనుమరుగైపోతామని అభద్రతాభావంతో ఈరోజు వైసిపి నాయకులు మాట్లాడడం మంచిది కాదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వకలేకపోయారని కూటమి ప్రభుత్వంలో 900 మంది రైతులకు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారన్నారు. పదివేల మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలు ఒక మీటరు తారు రోడ్డు వేయని మీరు, అధ్వానంగా గుంతల మయమైన రోడ్లను కూటమి ప్రభుత్వంలో శరవేగంగా వేయడం జరుగుతోందన్నారు. లక్కప్ప నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు మా నాయకుని నాలుక కోస్తానని అనవసరమైన మాటలు ఇంకొకసారి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మాట్లాడితే తీవ్రమైన పరిణామలు ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. మడకశిర నియోజకవర్గం లో త్వరలోనే పరిశ్రమలు రాబోతున్నాయని తెలిపారు. చీపులేటి దగ్గర టిడిపి ఆధ్వర్యంలో గార్మెంట్ నిర్మాణం పూర్తి అయిందన్నారు.
అంతలోనే ప్రభుత్వం మారడడంతో గత ఎమ్మెల్యే గార్మెంట్ ప్రారంబానికి కోట్లాది రూపాయలు డిమాండ్ చేయడం తో ప్రారంభానికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఎమ్మెల్యే ఆయ్యాక గార్మెంట్స్ ప్రతినిధులతో మాట్లాడి పరిశ్రమను ప్రారంభించి 3 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 15 కోట్లతో సీసీ రోడ్లు నిర్మాణం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో సింగల్ విండో కార్యాలయం పావురాలకు నిలయంగా ఉండేదని కూటమి ప్రభుత్వం ఏర్పడి సింగల్ విండో నూతన కార్యవర్గం ఏర్పడిన వెంటనే కార్యాలయం రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం 50 లక్షలు వ్యయం తో 7 దుకాణాలు (షాపింగ్ కాంప్లెక్స్) నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న వైకాపా నాయకులకు కనపడడం లేదా కళ్ళు ఉండి కాబోధుల వ్యవహారిస్తున్నారని వారు మండిపడ్డారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వివిఎం పాండురంగప్ప, బూత్ ఇంచార్జ్ హనుమంతరాయప్ప, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్‌తో పోలీస్ నిఘా..

**నల్లమాడలో పెరిగిన భద్రతా చర్యలు..**

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 30 :**
నల్లమాడలో పోలీసులు డ్రోన్ కెమెరాల సహాయంతో నిఘాను ముమ్మరం చేశారు. శుక్రవారం రాత్రి ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామవ్యాప్తంగా డ్రోన్ కెమెరాతో పర్యవేక్షణ చేపట్టారు. గ్రామంలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయా అనే కోణంలో పోలీసులు సుదీర్ఘంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నల్లమాడలోని పలు వీధులు,



డ్రోన్ కెమెరాతో పలు వీధుల్లో పోలీసుల పరిశీలన



నల్ల మాడలో డ్రోన్ ఎగుర వేస్తున్న పోలీసులు

సందుల మీదుగా డ్రోన్ కెమెరాలను ఎగురవేసి నిఘా నిర్వహించారు. అనుమానాస్పద కదలికలు, అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నేరాల నియంత్రణే లక్ష్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పోలీస్ శాఖ ఈ విధమైన చర్యలు చేపడుతోందని ఎస్సై తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా డ్రోన్ కెమెరాల ద్వారా పోలీస్ పర్యవేక్షణ జోరుగా కొనసాగుతున్న నేపథ్యంలో, నల్లమాడలోనూ ఈ నిఘా చర్యలు చేపట్టడం ప్రజల్లో భద్రతా భావనను పెంచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి నిఘా చర్యలు కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

## మడకశిరను అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే రాజును విమర్శించడం విచారకరం

**టిడిపి నాయకులు..**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 30 :**
ఒక పద్ధతి ప్రకారం, కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైకాపా పార్టీ నాయకులు వారి మనుగడ కోసం వెంపర్లాడుతున్నారని మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్, ఐటీడీపి అధ్యక్షులు నాగేంద్ర మండిపడ్డారు. వైకాపా మీ చరిత్ర ఏంటో గత ఐదేళ్ల పాలన ఏంటో మడకశిర మీరు విషం చిమ్మిన గుడిబండ మండల వాసులను అడిగితే స్పష్టంగా చెబుతారన్నారు. మీ పాలనా అంత గుడికి, బడికి, స్కూల్ కాశీపౌండ్ లకు ఆఖరికి బడిలో ఒక టాయిలెట్ కట్టాలి అంటే మీకు, మీ గత ఎమ్మెల్యేకు నూటికి ఇరవై నుండి ముప్పై శాతం డబ్బులు ఇవ్వాల్సిందే, ఇది అబద్దం అని అనే ధైర్యం మీ పార్టీ కార్యకర్తలకు కూడా ముమ్మాటికీ లేదన్నారు. ఎందుకంటే గత మీ ప్రభుత్వ హయంలో మీ కార్యకర్తలు కూడా బాధితులే. గత ఐదేళ్లు (2019-2024) నియోజకవర్గంలో నీళ్లు లేవు, నిధులు లేవు, మడకశిర అభివృద్ధి సూన్యమన్నారు.
ఎమ్మెల్యేగా ఎం.స్ రాజు వచ్చాక, నీళ్లు లేని ప్రతి పల్లెకు నీళ్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 216 బోర్లు వేయించిన ఘనత ఎమ్మెల్యే ఎం ఎస్ రాజుకే దక్కుతుందన్నారు. మా మడకశిరలో బారిపరిశ్రమల కంపెనీ కూడా వస్తుందని. ఎమ్మెల్యే పైనా, కూటమి ప్రభుత్వం పైన అసత్య ఆరోపణలు చేస్తే మట్టి కొట్టుకుపోవడం నిజమన్మారు. గతంలో మడకశిర నియోజకవర్గంలో అవినీతి కంపుకొంటేదని, కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమం పథకాలు జరుగుతున్నాయని గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయాలంటే మీరు డబ్బులు కప్పం కట్టించుకొని రైతులకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం జరిగింది కానీ కూటమి ప్రభుత్వంలో చేసుకున్న అర్హులైన ప్రతి రైతులందరికీ ఉచితంగా ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేయడం జరిగింది. పదివేల మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. లక్కప్ప నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు మా నాయకుని నాలుక కోస్తాను అని అనవసరమైన మాటలు ఇంకొకసారి మాట్లాడితే తీవ్రమైన పరిణామాలు ఎదురుకొంటారన్నారు. గతం మీ వైసీపీ పార్టీ పరిపాలనలో మీడియా ద్వారా మాట్లాడిన కేసులు కేసులు పెట్టించే మీరు. టిడిపి నాయకుల పై అనేక అక్రమ కేసులు బనాయించిన మీరు సుపరిపాలనే ధ్యేయంగా కక్ష సాధింపు లేకుండా కేవలం నియోజకవర్గం అభివృద్ధి చెందే విధంగా నాయకులు పరిపాలన సాగిస్తున్నారు ఇది గుర్తుపెట్టుకోవాలి. హితవు పలికారు.

## తిరుమల లడ్డూ పేర దిగజారుడు రాజకీయాలు

**భక్తుల మనోభావాలపై కూటమి ప్రభుత్వం కుట్ర..**
**డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారు..**
**వైఎస్ఆర్సిపి యువజన విభాగం కార్యదర్శి చల్లా మహేష్..**

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 30 :**



కోట్లాది మంది భక్తుల విశ్వాసాలకు ప్రతీక అయిన తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందంటూ కావాలనే దుష్ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నానికి కూటమి ప్రభుత్వం పాల్పడుతోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చల్లా మహేష్ తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం బత్తలపల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి భక్తులను దూరం చేయాలన్న దురుద్దేశంతో ఈ తప్పుడు ప్రచారం సాగుతోందన్నారు. తిరుమల లడ్డూలో ఎలాంటి కల్తీ జరగలేదని సిట్ దర్యాప్తు, కోర్టు తీర్పులు స్పష్టంగా తేల్చినా కూటమి ప్రభుత్వం కావాలనే ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ఫెక్సీలు ఏర్పాటు చేసి మరీ అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిలిచిపోవడం, అభివృద్ధి కుంటుపడడం, అధికార పార్టీ నేతల వ్యవహారాలు వెలుగులోకి రావడంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైఎస్సార్సీపీపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలకు కొన్ని మీడియా సంస్థలు కూడా వత్తాసు పలకడం దురదృష్టకరమన్నారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీస్తున్న ఈ ప్రచారాలపై కోర్టులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలియుగ దేవుడు అన్నీ గమనిస్తున్నారని, ఈ పాపానికి కూటమి ప్రభుత్వానికి తప్పక తగిన గుణపాఠం పడుతుందని హెచ్చరించారు.

## గ్రూప్ -2 ఫలితాల్లో సత్తా చాటిన కానిస్టేబుల్ చాంద్ బాషా

**ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపిక**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 30 :**



స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న చాంద్ బాషా గ్రూప్ -2 ఫలితాల్లో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైయారు. 2018 బ్యాచ్ కానిస్టేబుల్‌గా ఎంపికైన చాంద్ భాషా ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లా రొల్ల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తునే నిరంతర కృషితో చదివి తాజాగా విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విజయం సాధించారు. చాంద్ బాషా విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోనే సాగిందని అతని విజయం పట్ల రోళ్ల ఎస్ఐ గౌతమి, స్టేషన్ సిబ్బంది అభినందించారు.

## 10 వేల పట్టాలకు వైకాపా నాయకులు 20 లక్షలు వసూళ్లు చేసేవారు..

**మడకశిరను అభివృద్ధి పరస్తున్న ఏకైక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..**
**భాజపా సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్..**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 30 :**



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై ఈరలక్కప్ప తన స్థాయిని మరిచి అనిచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని భాజపా సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్ మండిపడ్డారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై వైసీపీ నాయకుడు ఈరలకప్ప చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ 18 నెలలలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నీ కంటికి కనబడలేదా అని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో కనీసం మడకశిర పావగడ రోడ్డు నుండి మధుగిరి రోడ్డు వరకు, రాజీవ్ గాంధీ సర్కిల్లో ఉన్న విద్యుత్ యాంత్రికను తొలగించకపోవడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గంలో ఆయన గెలిచిన పిదప ఎక్కడా నీటి సమస్య రాకుండా ఐదు మండలాల్లో దాదాపుగా 216 బోర్లను తవ్వించి గ్రామాల్లో నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకున్న ఎమ్మెల్యే అని తెలుసుకుని విమర్శించాలే కానీ తెలియకుండా పచ్చకామర్లు ఉన్నవాడిలా అభివృద్ధి కనిపించకపోవడం విచారకరమన్నారు. నియోజకవర్గంలో దాదాపుగా పదివేల పట్టాలు పంపిణీ కార్యక్రమం చేస్తే అదే మీ ప్రభుత్వమైతే పదివేల పట్టాలకు 20 లక్షల రూపాయలు వసూలు చేసేవారన్నారు. ఎక్కడడా ఒక పట్టాకు కూడా ఒక రూపాయి తీసుకోకుండా బీదలకు పట్టాలు పంపిన ఘనత కూటమి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుది అని అన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా మనురు. హారే సముద్రం. మడకశిర చెరువులకు తీసుకువచ్చారన్నారు. గుడిబండ, అమరాపురం వరకు నీరు వదులుతామని ఎమ్మెల్యే చెబితే మీకు హేళనగా కనబడుతుతోందా అని అన్నారు. దొంగే దొంగ అన్నట్లు మాట్లాడడం సరికాదని అన్నారు. ఏదైనా విమర్శ చేయాల్సి వస్తే వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి తెలుసుకొని ఎమ్మెల్యే గురించి మాట్లాడాలే కానీ పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ప్రజలు తిరస్కరిస్తారన్నారు. ఉన్నది ఉన్నట్లే మాట్లాడాలని చంద్రశేఖర్ లక్కప్పని కోరారు. అభివృద్ధి చేసుకుంటూపోతున్న ఎమ్మెల్యేకి బాసటగా నిలవాలే కానీ విషప్రచారం చేయడం విచారకరమన్నారు. ఇది మీ వైసీపీ నాయకులకే చెల్లుతుందన్నారు. దీన్ని నియోజకవర్గం ప్రజలు నమ్మరని గుర్తించుకోవాలన్నారు.

# పౌర హక్కుల పరిరక్షణే లక్ష్యం

**పౌర హక్కుల దినోత్సవం..**
**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..**

**కనగానిపల్లి (తెలుగోడు), జనవరి 30 :**
పౌరుల హక్కులను పరిరక్షించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి పని చేస్తోందని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. కనగానపల్లి మండలం తగరకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం. శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ధర్మవరం ఆర్డీవో మహేశ్, ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, కనగానపల్లి తహసీల్దార్, స్థానిక సర్పంచు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ, పౌర హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు ప్రజలు ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. కుల వివక్షత, అంటరానితనం నిర్మూలనతోనే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. రైతు పండించే పంట, ప్రమాద సమయంలో ఎదుటివారు ఇచ్చే రక్తం, దేశాన్ని కాపాడే సైనికులు కులమతాలకు అతీతమని పేర్కొన్నారు. కుల, మతాల ఆధారంగా ముందుకు సాగితే సమాజం అభివృద్ధి చెందదని స్పష్టం చేశారు.
తాను తమిళనాడులో పుట్టిన వ్యక్తినని, అక్కడ కులమతాల బేరీజు వేసుకుని పరిమితమై ఉంటే ఈ స్థాయికి చేరుకునే అవకాశం ఉండేదని కాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుని లక్ష్యంతో కష్టపడి ముందుకెళ్లాలని సూచించారు. ఈజీ మనీకి అలవాటు పడకుండా క్రమశిక్షణతో జీవించాలన్నారు.
జిల్లా కలెక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, పౌర హక్కుల దినోత్సవం ద్వారా ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ధర్మవరం ఆర్డీవో మహేశ్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణపై వివరించారు. కనగానపల్లి తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు అందేలా రెవెన్యూ పరిపాలన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పౌర హక్కులపై అవగాహన కలిగించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పౌర



పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

హక్కులపై అవగాహన పెంపొందించి, సమానత్వం, న్యాయంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు. కార్యక్రమంలో సీఐ శ్రీధర్, ఎస్సై రిజ్వాన్, సర్పంచ్ మాధవరాజు, మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్టీయూ డిమాండ్

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 30 :**
ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శుక్రవారం పెద్దకడబూరులోని మండల కార్యాలయంలో తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, వీరేష్ మాట్లాడుతూ 11వ పీఆర్సీ గడువు పూర్తయి 30 నెలలు గడిచినా 12వ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయకపోవడంతో ఉపాధ్యాయ, ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. తక్షణమే పీఆర్సీ కమిటీ నియమించి 30 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో దాదాపు 23 వేల కోట్లు బకాయిలు ఉండగా, ప్రస్తుతం అవి 34 వేల కోట్లకు చేరిందన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి పీఆర్సీ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, పీఎఫ్, మెడికల్ బిల్లులు చెల్లించాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు మార్కండేయులు, ప్రభాకర్, ఈరన్న, నారాయణరావు, వీరేష్, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలలో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## చట్టాలపై ప్రజలకు అవగాహన

ఎస్సై రమేష్ రెడ్డి ..

**కోసిగి (తెలుగోడు), జనవరి 30 :**
కోసిగి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చట్టాలపై అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల వరకు తీసుకెళ్లేందుకు కోసిగి మండలానికి చెందిన మహిళా పోలీసులతో పాటు కోసిగి పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించినట్లు ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, పోలీసు సేవలపై విశ్వాసం కల్పించడం, ప్రజా భద్రత పరిరక్షణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఐ వి ఆర్ ఎస్ కాల్స్‌కు సంబంధించిన జాగ్రత్తలు, రోడ్డు భద్రత (హెల్మెట్, సీట్‌బెల్ట్, ట్రాఫిక్ నిబంధనలు), అలాగే మహిళలు మరియు బాలికల భద్రత వంటి ముఖ్యమైన అంశాలపై గ్రామస్థులకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సవివరంగా చర్చించబడిందని తెలిపారు. సూచనల మేరకు మహిళ పోలీసులు మరియు పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామస్థులను వ్యక్తిగతంగా కలుసుకుంటూ, అలాగే సమావేశాలు, గ్రామ సభలు నిర్వహిస్తూ, ప్రజల్లో వివిధ అంశాలపై సమర్థవంతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలతో నేరుగా సంప్రదింపులు కొనసాగిస్తూ అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించడమైనదని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలనీ, ఏ సమాచారం ఉన్నా వెంటనే పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని రమేష్ రెడ్డి తెలిపారు.

## అసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు

**కలికిరి/పీలేరు, (తెలుగోడు), జనవరి 30 :**
ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలికిరి మండలం మహల్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... ఆసుపత్రికి సంబంధించిన ఓపి రిజిస్టర్, డిస్పెన్సరీ రిజిస్టర్ తదితర రిజిస్టర్ లను పరిశీలించి ఆసుపత్రి సిబ్బందిని పలు ప్రశ్నలు అడిగారు. చిన్న పిల్లలకు టీకాలు ఎప్పుడు ఎప్పుడు వేస్తున్నారు ఎలా వేస్తున్నారు వంటి ప్రశ్నలు అడిగారు. చిన్న పిల్లలకు వేసే టీకాలపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారా లేదా టీకాలు వేసే తేదీలపై ప్రజలకు ముందుగానే తెలియజేస్తున్నారా లేదా వంటి ప్రశ్నలను ఆసుపత్రి సిబ్బందిని అడిగారు.

## మళ్లీ మొదటికొచ్చిన పెద్దకడబూరు మండల టీడీపీ అధ్యక్షుని ఎంపిక

టీడీపీ మండల అధ్యక్ష పదవిపై ఐవీఆర్ఎస్ కాల్స్..
ఐవీఆర్ఎస్ కాల్స్‌లో ముగ్గురు నేతల పేర్లు..
తెరమీదకొచ్చిన ఎస్సీ నేత నల్లమల విజయ్ కుమార్ ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 30 :**
పెద్దకడబూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవిపై ఉత్కంఠ తీవ్రతరం అవుతోంది. పార్టీ అధిష్టానం ఇంకా అధికారికంగా నిర్ణయం ప్రకటించకపోవడంతో మండల వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో ఆసక్తి, ఆందోళన నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం మండలంలోని టీడీపీ శ్రేణులకు వచ్చిన ఐవీఆర్ఎస్ కాల్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు తానే మండల అధ్యక్షుడిగా ఎంపికయ్యానని భావించిన సీనియర్ నాయకుడు, బసలదొడ్డి గ్రామానికి చెందిన గవిగట్టు ఈరన్న తనయుడు గవిగట్టు మల్లికార్జున పేరు ఇంకా ఖరారు కాలేదని ఆ కాల్ ద్వారా స్పష్టత వచ్చింది. ఐవీఆర్ఎస్ కాల్ ద్వారా మండల అధ్యక్ష పదవికి ఈసారి ముగ్గురు నేతలు పోటీ పడుతున్నట్లు వెల్లడైంది. బసలదొడ్డి గ్రామానికి చెందిన గవిగట్టు మల్లికార్జునతోపాటు, పెద్దకడబూరు గ్రామానికి చెందిన రాష్ట్ర బీసీ సాధికారిక సభ్యుడు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కురవ దిట్టికాటి మల్లికార్జున, అలాగే మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి శిష్యుడిగా గుర్తింపు పొందిన ఎస్సీ నాయకుడు నల్లమల విజయ్ కుమార్ ఈ పదవికి ప్రధాన ఆశావహులుగా ఉన్నారు. ఎవరికి ఈ కీలక బాధ్యత దక్కనుందోనన్న దానిపై స్పష్టత లేకపోవడంతో పార్టీ శ్రేణులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నాయి. పార్టీ అధిష్టానం త్వరలోనే తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని, ఐవీఆర్ఎస్ కాల్ ఇందుకు సంకేతంగా మారిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



బసలదొడ్డి గవిగట్టు మల్లికార్జున



కురువ దిట్టికాటి మల్లికార్జున



లనల్లమల విజయ్ కుమార్

టీడీపీ మండల అధ్యక్ష పదవిపై వస్తున్న ఐవీఆర్ఎస్ కాల్స్‌పై టీడీపీ మండల కమిటీ జాబితాలో మండల అధ్యక్షులుగా ఎంపికైన గవిగట్టు మల్లికార్జునతో ప్రస్తావించగా ఐవీఆర్ఎస్ కాల్స్‌తోనైనా అడ్డుపడే నాయకులకు కనువిప్పు కలుగుతుందని స్పష్టం చేశారు.

## విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి

డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 30 :**
టెన్త్ విద్యార్థులకు ప్రభుత్వం నిర్ధేశించిన 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని ఆదోని డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం, కల్లుకుంట, పెద్దకడబూరు గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలును సమీక్షించారు. మొదటిగా చిన్నతుంబళం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డీఈవో 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. హిందీ సబ్జెక్ట్‌లో సులభంగా మార్కులు సాధించేందుకు అవసరమైన ముఖ్యమైన అంశాలను వివరించి, ప్రశ్నలు ఎలా చదవాలి, సమాధానాలు ఎలా రాయాలి అనే విషయాలపై సూచనలు ఇచ్చారు. తరువాత కల్లుకుంట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి అక్కడి 10వ తరగతి విద్యార్థులతో 100 డేస్ యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటికి తగిన మార్గదర్శకత్వం చేశారు. తదుపరి మధ్యాహ్నం పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేక ముఖాముఖి నిర్వహించారు.



పెద్దకడబూరులో టెన్త్ విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్

విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నాణ్యమైన బోధన అందించి 100 శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో - 2 రామమూర్తి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.





చిన్నతుంబళం జెడ్పీ పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్
కల్లుకుంటలో 100 ప్రణాళికపై ఉపాధ్యాయులతో సమీక్షిస్తున్న డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్

## జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కృషి

బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం..
జిల్లా మహిళా,
శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ..

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 30 :**
జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాల్య వివాహ ముక్త భారత్ నవంబర్ 27 నుండి మార్చి 8వ తేదీ వరకు నిర్వర్తిస్తున్న వంద రోజుల ప్రణాళికలో లో భాగంగా డివిజన్ స్థాయిలో శుక్రవారం ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం లో ఎమ్మిగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలనపై రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి విజయ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అని తెలిపారు.. బాల్య వివాహాలు జరిపితే, అమ్మాయిని తీసుకువెళ్లి, బాల సదనం లో ఉంచి, 18 ఏళ్లు నిండిన తర్వాతనే తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేస్తే పెళ్ళి చేసిన తల్లిదండ్రులకే కాదు, పెళ్ళిచూపులకు తీసుకువచ్చిన మధ్యవర్తితో మొదలుకుని పెళ్ళి చేసిన పురోహితుడు, ఫంక్షన్ హాల్ ఓనర్, పెళ్లి కార్డులు ముద్రించిన ప్రచురణకర్త , పెళ్లికి వచ్చిన అతిథులు అందరూ కూడా చట్టప్రకారం శిక్షకు అర్హులే అని తెలిపారూ. మండల స్థాయిలో తహసీల్దార్ బాల్య వివాహాల నిరోధక అధికారి గా వ్యవహరిస్తారని, గ్రామస్థాయిలో ఉన్న బాల్య వివాహ నిషేధ అధికారులు పంచాయతీ సెక్రెటరీ, విఆర్ఓ మహిళ పోలీసులు కచ్చితంగా +.రా.31 ప్రకారము తమ విధులను నిర్వర్తించాలన్నారు.. గ్రామస్థాయిలో బాలబాలికల తల్లిదండ్రులు చదివించుకోలేని స్థితిలో ఉన్న బాలలకు విద్యా, వసతి, పునరావాసము కల్పించడానికి జిల్లా స్థాయిలో రెండు బాలసదనాలు ఉన్నాయని, ఇలాంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డి.ఎస్.పి భార్గవి మాట్లాడుతూ చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడము వల్ల బాలికల బంగారు భవిష్యత్తుకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. . ముఖ్యంగా బాల్య వివాహాలు చేయడానికి తల్లిదండ్రులు ప్రయత్నాలు మొదలుపెట్టే క్రమంలోనే ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల వెంటనే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి బాల్య వివాహాలు వారు చేయకుండా నిలుపుదల చేయవచ్చని తెలిపారు.. ఈ



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ

సమాచారం ముందుగా తెలపడం వల్ల బాలికలను రక్షించడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ బాల్య వివాహం వల్ల వచ్చే అనర్థాల, ఇబ్బందులు, ఆ బాలికలు ఎదుర్కొనే శారీరక మరియు మానసిక ఇబ్బందుల గురించి వివరించారు.. చిన్న వయసులో బాల్యవివాహాలు చేస్తే లక్ష రూపాయలు జరిమాలతో పాటు రెండు సంవత్సరాల పాటు జైలు శిక్ష ఉంటుందని , కావున అమ్మాయికి కచ్చితంగా 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కావాలన్నారు. బాల్య వివాహాలను నివారించేందుకు ఆర్ బి ఎస్ కె డిస్టిక్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడము చాలా చట్ట విరుద్ధమని, తెలిపారు. సమాజంలో ఆడ మగ అనే భేదం లేకుండా చూడాలన్నారు.

మహిళా పోలీస్ సిఐ విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికలు, మహిళలు గాని తమను తాము రక్షించుకోవాలంటే కచ్చితంగా తమ సెల్ ఫోన్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. దీనివల్ల ప్రొటెక్షన్ ఏర్పడుతుందని తెలిపారు ముఖ్యంగా బాలికలు కష్టపడి బాగా చదివి ఉన్నతమైన స్థాయికి ఎదిగినప్పుడు తమ తల్లిదండ్రులతో పాటు సమాజంలో గాని దేశంలో గాని మంచిగా గుర్తింపు పొందడమే కాక ఒక ఆదర్శవంతంగా కూడా నిలబడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులుఎమ్మార్వో ఎంపీడీవో, సిడిపిఓ సఫరిన్నిస్సా బేగం, డి సి పి యు శారద వైఎస్సి సిఏ మేరి స్వర్ణలత మరియు సూపర్వైజర్లు సురేఖ,గుణశేఖరమ్మ, భాగ్యలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ. ప్రమాణం చేయిస్తున్న దృశ్యం

## ఘనంగా శ్రీ సద్గురు సిద్ధరూఢ స్వామి 10వ వార్షికోత్సవ వేడుకలు

**కోసిగి (తెలుగోడు), జనవరి 30 :**
కోసిగిలో శ్రీ సద్గురు ఆరూఢ జ్యోతి శాంతాశ్రమం 10వ వార్షికోత్సవం జాతర కార్యక్రమం వేడుకలు సిద్ధరూఢ శాంతాశ్రమం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మొదటి రోజు అయిన శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభమైయ్యాయి. రైల్వే గేటుసమీపంలో వెలిసిన శ్రీ సిద్ధారూఢ స్వామి మఠంలో జ్ఞాన దాసోహ కార్యక్రమం, శ్రీ సద్గురు సిద్ధరూఢ స్వామికి అభిషేకం, పంచామృతాభిషేకం,ఫలపుష్పాలంకరణ, మంగళహారుతులు,ధ్వజారోహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రవచన ప్రసంగ కార్యక్రమం జరిగింది, సర్వ సమస్యలకు మనిషి దేహమే కారణమని ,స్వార్థం దూరాశాలాంటి దుర్గుణాలను వదిలి దైవ చింతన కలిగి నిస్వార్థంగా జీవించాలని, జ్ఞానం వల్ల మనిషి జీవితం సార్థకం, అవుతుందని మంచి జ్ఞానం ను ప్రతి ఒక్కరికి ప్రసాదించాలని భగవంతున్నీ,కోరుకోవాలి తప్ప, ఐశ్వర్యాలు కోరుకోరాదని ఎల్లప్పుడూ భగవంతుని నామస్మరణం చేయాలని ప్రవచనాల్లో పరామపూజ్య సద్గురు శ్రీ కరి బసవ రాజేంద్ర స్వామి ఉరవకొండ గవిమఠ సంస్థానం పీఠాధిపతులు తెలియ జేశారు. మూడు రోజుల పాటు వైభవంగా జరుగుతున్న వార్షికోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.అనంతరం భజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సద్భక్తులు,ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తున్న సద్గురు శ్రీశ్రీ కరి బసవరాజేంద్ర స్వామి



కుష్ఠువ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## కుష్ఠువ్యాధిపై అవగాహన ర్యాలీ

**కోసిగి (తెలుగోడు), జనవరి 30 :**
కోసిగి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం స్పర్శ్ కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, ప్రజలకు కుష్ఠివ్యాధి పట్ల అవగాహన చేయడం కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ ఇబ్రహీం, సిహెచ్ఓ ఈశ్వరమ్మ పిహెచ్ఎన్ కోటేశ్వరమ్మ ఎంపీహెచ్వో ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాసులు, ఎల్లప్ప , సూపర్వైజర్ రాముడు ,ఏఎన్ఎంలు,ఎంఎల్ హెచ్ పి లు ,ఆశలు, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతిజ్ఞ చేశానేజ ఈనెల 30 నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు ప్రజలకు కుష్ఠువ్యాధి పట్ల అవగాహన కల్పించనున్నట్లు వారు తెలిపారు.



పారిశుద్ధ్యం పనులు చేయిస్తున్న పంచాయతీ సెక్రెటరీ రత్నం

## గ్రామ అభివృద్ధే లక్ష్యం

ఆరోపణలన్నీ అసత్యం
పంచాయతీ సెక్రెటరీ రత్నం ..

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 30 :**
మండల పరిధిలోని పెసలదిన్నె గాలదిన్నె గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధం సమస్యలు ఉన్నాయని ఎవరూ తన దృష్టికి తీసుకురాలేదని పంచాయతీ కార్యదర్శి రత్నం అన్నారు. తనపై ఆర్‌యుఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు యస్ రఘునాథ్ తప్పుడు ప్రచారం చేశాస్తున్నారన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధం పనులు చేపడుతున్నామన్నారు. అవసరమైతే గ్రామానికి వచ్చి పరిశీలించవచ్చు అన్నారు. గ్రామంలో పారిశుద్ధం పనులు చేసేందుకు గ్రీన్ అంబాసిడర్లు ా ముందుకు రాకపోయినప్పటికీ తామే ప్రత్యేక చొరవ తీసుకొని పారిశు ద్ధ పనులను చేపడుతున్నామన్నారు. ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. పెసలలదిన్నె, గార్లదిన్నె రెండు గ్రామాలకు గాను ఒక్కరే గ్రీన్ అంబాసిడర్ ఉన్నా అన్ని పనులను చేయిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నామన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు అన్నారు.



జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్‌టీయు నాయకులు

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్‌టియు డిమాండ్..

**కోసిగి (తెలుగోడు), జనవరి 30 :**
ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు ) పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పరశురామ్ సంఘ నాయకులు శుక్రవారం నాడు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టియు మండల అధ్యక్ష కార్యదర్శిలు ఈశ్వరప్ప, శేఖర్, జిల్లా నాయకుడు సునీల్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు అన్నారు.నూతన పీఆర్సీ కమిటీని నియమించి, ఉపాధ్యాయులకు వేతన సవరణ చేయాలి.ఐ ఆర్ (మధ్యంతర భృతి) పీఆర్సీ ప్రక్రియ పూర్తయ్యేలోపు ఉపాధ్యాయులకు తక్షణ ఉపశమనంగా ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.అలాగే సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలని వారు అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జూనియర్ అసిస్టెంట్ పరశురామ్ మాట్లాడుతూ, ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు నాయకులు,గిరిధర్,వీరేష్,మహిళ నాయకులు సునీత,లక్ష్మి,అనిత,రమాదేవి,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు .ఈరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ ఎండీగా కృష్ణబాబుకు అదనపు బాధ్యతలు

**విజయవాడ (తెలుగోడు), జనవరి 30 :**
కృష్ణబాబుకు ఆర్టీసీ ఎండీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఆర్టీసీ ప్రస్తుత ఎండీ ద్వారకా తిరుమలరావు పదవీ కాలం ముగియడంతో ఈ ఆదేశాలు వెలువడ్డాయి.



మాట్లాడుతున్న డి ఎల్ డి ఓ రామాంజనేయులు

## 4న మండల ఉపాధ్యక్షుల ఎన్నిక

**డి ఎల్ డి ఓ రామాంజనేయులు ..**

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 30:**
మండల పరిషత్ ఉపాధ్యక్షుల ఎన్నిక ఫిబ్రవరి 4వ తేదీన ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎలక్షన్ నిర్వహించనున్నట్లు ఎలక్షన్ అధికారి, డి ఎల్ డి ఓ రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన నోటిఫికేషన్ వచ్చినదని ఫిబ్రవరి నెల 4 వ తేదీన మండల పరిషత్ ఉపాధ్యక్షులు 2 ఎన్నిక జరుపవలెనని జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి ఆధ్వర్యంలోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 4 వ తేదీన ఉదయం 11 గంటలకు ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని నోటీసులు ఇస్తామని తెలిపారు.

## తిరుమల లడ్డు ప్రసాదంపై అసత్య ఆరోపణలు

**అట్లూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ముదమాల ప్రభాకర్ రెడ్డి ..**

**అట్లూరు (తెలుగోడు), జనవరి 30:**



తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జిషీట్లో సి.బి.ఐ స్పష్టం చేసిందని అట్లూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ముదమాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. . కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారన్నారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 31వ తేదీ ఉదయం 9.00 గంటలకు సిద్ధవటం రోడ్ ,16 వ వార్డు,సుమిత్రా నగర్ ( ఫైర్ ఆఫీస్ వెనకాల) శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి, కలియుగ దైవం శ్రీ వెంటేశ్వర స్వామి వాం కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతామన్నారు. దేవాలయం వెలుపల మీడియా ద్వారా వాస్తవాలను ప్రజలకు తెలియచేసే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అట్లూరు మండలం నుండి అన్ని స్థాయిలో ఉండే నాయుకులు, కార్యకర్తలు పాల్గొని.విజయవంతం చేయాలని కోరారు.

## మదనపల్లిలో ప్రభుత్వ ఉద్యోగి పై దాడి

**మదనపల్లె (తెలుగోడు), జనవరి 30:**
అన్నమయ్య జిల్లా, మదనపల్లిలో ప్రభుత్వ ఉద్యోగి పై దాడి జరిగింది. శుక్రవారం రాత్రి జరిగిన ఘటనకు సంబంధించి బాధితుని కథనం.. నక్కలదిన్నె తాండాకు చెందిన జగదీష్ నాయక్(26) స్థానికంగా ఉన్న ఓ ప్రభుత్వ కార్యాలయంలో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో విధులు ముగించుకుని, విజయ భారతి స్కూల్ వద్ద నడసి తండాకు వెళ్లే క్రమంలో, కాలనీ గేటులో ఉండే ఓ యువకుడు జగదీష్ నాయక్ పై దాడికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి బాధితున్ని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. డాక్టర్లు వైద్య చికిత్సలు అందించారు. వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన తోటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 30:**
పదవ తరగతి వరకు కలసి చదివిన తోటి మిత్రుడు ఎం కృష్ణయ్య మృతి చెందడంతో వారి కుటుంబానికి మద్దతుగా తోటి స్నేహితులు శుక్రవారం ఆర్థిక సాయం చేశారు. నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30 సంవత్సరాల క్రితం కలిసి విద్యను అభ్యసించిన తోటి స్నేహితుడు ఎం కృష్ణయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ రూ.. 10వేలు మృతుడి కుటుంబానికి అందజేశారు. డి. సూర్యనారాయణ రెడ్డి, పి. అబ్దుల్ రఫీ, పి.సుధాకర్ రెడ్డి, సి.గోపాల్ రెడ్డి, పి.నాగభూషణం, ఏఎన్. రవీంద్రారెడ్డి, టీ.నరసింహులు, వై. దామోదర్ రెడ్డి, వేణుగోపాల్, టి. రమేష్ తదితరులు ఆర్థిక సాయం చేసి తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడం ప్రశంసనీయం.



కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇస్తున్న దృశ్యం

# నడకదారిలో తోపుడు బండ్లు తొలగించండి

**దుకాణాల తనిఖీ.. సిఐ నగేష్ బాబు ..**

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 30:**
నడకదారిలో ఉన్న వ్యాపార తోపుడు తొలగించాలని సీఐ నగేష్ బాబు పేర్కొన్నారు. పాత బస్టాండ్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు జాతీయరహదారి పక్కన ఉన్న నడక దారిలో కొందరు వ్యాపార నిమిత్తం ఏర్పాటు తోపుడు బండ్లను, అలాగే దుకాణాలకు ఎదురుగా పుట్ పాత్ పై



దుకాణాల ముందు పరిశీలిస్తున్న సీఐ నగేష్ బాబు



తోపుడుబండ్ల యజమానులతో మాట్లాడుతున్న సీఐ నగేష్ బాబు

ఉంచిన వస్తువులను తొలగించాలని, ఆ నడకదారి ప్రత్యేకంగా పాదాచార్యులు నడిచేందుకు ఏర్పాటు చేసిందని పాదాచారులకు అడ్డంకులు లేకుండా చేయాలన్నారు. అలాగే క్రాకర్స్ కొన్ని దుకాణాలలో నిలువ ఉంచుకున్నారని సమాచారం రావడంతో వెంటనే గత దీపావళి పండుగలలో తాత్కాలిక క్రాకర్స్ దుకాణం అనుమతులు పొందిన వారి దుకాణాల తనిఖీ చేసి, దుకాణాల్లో ఇంకా నిలువ ఉంటే తీసివేయాలని, అవి దుకాణాలలో ఉంచుకోవడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. ఈ తనిఖీలలో ఎస్సై మొయిద్దీన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది వల్లి రంగనాయకులు తదితరులు ఉన్నారు.

# పన్నుల వసూళ్లలో ఓబులాపురం మొదటి స్థానం

**కార్యదర్శి నరేంద్రకు సన్మానం.. డీఎల్ డివిజనల్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు ..**

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 30:**
మండలంలోని పంచాయతీలలో ఇంటి పన్నులు వసూలు చేయడంలో ఓబులాపురం పంచాయతీ నూరు శాతం పూర్తి చేసిందని డివిల్ డివిజనల్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఓబులాపురం పంచాయతీ కార్యదర్శి నరేంద్రను స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శిని డి ఎల్ డి వో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డిఎల్డిఓ మాట్లాడుతూ 2024బి2025 సంవత్సరంలోకి సంబంధించి ఓబులాపురం ఇంటి పన్ను డిమాండ్ 50591 రూపాయలు ఉండేది పంచాయతీ కార్యదర్శి మొత్తము మూడు శాతం ఇంటి పన్నులు వసూల్ చేశారు అన్నారు. అలాగే పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి నెల పదో తేదీ లోపల అన్ని పంచాయతీలలో ఇంటి,నాన్ టాక్సెస్ పన్నులు మూడు శాతం వసూలు



కార్యదర్శి నరేంద్రకు సన్మానం చేస్తున్న అధికారులు

చేయాలని మిగతా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవోలు కే వీరభద్రుడు,భానుప్రకాష్, కార్యాలయపు అడ్మినిస్ట్రేటివ్ అధికారి శాతవాహన రెడ్డి.మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అపోహలు వీడుదాం.. కుష్టు వ్యాధిని తరిమికొడదాం

**డాక్టర్ జె. రాజేష్ కుమార్ ..**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 30:**
బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాజుపాలెం గ్రామ పంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి మండల అభివృద్ధి అధికారిని మల్లీశ్వరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జి. రాజేష్ కుమార్, జె.వినయ్ కుమార్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ బి.శంభు ప్రసాద్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ చంద్రావతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాధా ఏఎన్ఎం శాంతి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొని కుష్టు వ్యాధి యొక్క లక్షణాలు ఎలా ఒక్కరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుంది వివరించడమైనది. మరియు అంగవైకల్యం లేకుండా సకాలంలో గుర్తిస్తే సరైన వైద్యము తీసుకోవడం వలన కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుందని, ప్రజలు అపోహలు వీడి అవగాహన పెంచుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ అంగవైకల్యం లేకుండా ప్రతి ఒక్కరూ స్పర్శ లేని మచ్చలు



విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న డాక్టర్ జె. రాజేష్

ఉన్నట్లయితే తొందరగా గుర్తించి సరైన సమయంలో సరైన వైద్యం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజా దర్బార్'

**బద్వేల్ నియోజకవరం పార్టీ సమన్వయకర్త రితేష్ కుమార్ రెడ్డి ..**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 30:**
ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ రితేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బద్వేల్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజా దర్బార్‌ను రితేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న రితేష్ కుమార్ రెడ్డి



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న రితేష్ కుమార్ రెడ్డి

నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సుమారు 100 అర్జీలు వరకు వచ్చినాయి . ఈ సందర్భంగా రితేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా దర్బార్లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. లేదంటే ఆ సమస్యపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.మల్లికార్జున రెడ్డి, రవికుమార్ రెడ్డి, వెంగల్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి,7 మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజును విమర్శించే స్థాయి ఈరలక్కప్పకు లేదు

**గుడిబండ (తెలుగోడు), జనవరి 30:**
ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును విమర్శించే స్థాయి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్పకు లేదని వ సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ శివ కుమార్ అన్నారు. గుడిబండలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా మడకశిర వైయస్సార్సీపి సమన్వయకర్త ఈరలక్కప్ప ప్రెస్ మీట్ పెట్టి రాజకీయంగా అవగాహన లేక తమ పార్టీ నాయకుల సూచనల మేరకు మన ఎమ్మెల్యే పై అనుచిత వాక్యాలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ ఆయాంలో కేవలం అవినీతి అక్రమాల తప్ప ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలకి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు నీకు కనిపించవా అని సూటిగా ప్రశ్నించారు. నీ స్థాయి తగ్గట్టుగా ఉండాలని ఎవరో మాటలు విని దిగజారుడు రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. అనవసరంగా ప్రెస్ మీట్ పెట్టి మా ఎమ్మెల్యేను విమర్శించితే ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతరాని వారు హెచ్చరించారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుంటే మీ నాయకులకు సహించలేక నీతో మాట్లాడించడం సరికాదన్నారు. ఇప్పటికైనా లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శశిధర్ క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు



అవగాహన కల్పిస్తున్న సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి

## దోమకాటు ప్రమాదకరం

**సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి..**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 30:**
దోమకాటు ప్రమాదకరమని నివారణ చర్యయే శ్రేయస్కరమని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహ రెడ్డి అన్నారు. బద్వేల్ మండలంలో శుక్రవారం ఆనంద నగర్ గ్రామంలో, ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. ఇంటింటి సర్వే నిర్వహించి, ఫీవర్, లార్వా సర్వే చేయడం జరిగింది. లార్వాను గుర్తించి నీటిని పడవేయడం జరిగింది. ఫ్రిడ్జ్, కూలర్లను పరిశీలించి శుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది. తడి, నీటి కుంటలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. బ్లీచింగ్ పౌడర్ ను చల్లించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, దోమల నివారణ అవుతుందన్నారు. శుభ్రతలను పాటిస్తే భవిష్యత్తులో జబ్బులు వచ్చే అవకాశం లేదన్నారు. దోమలు పుట్టకూడదు- కుట్టకూడదన్నారు. జబ్బులు చేస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలన్నారు .విలేజ్ హెల్త్ క్లినిక్లు, 104 లలో కూడా వైద్యం చేయించుకొని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, సిహెచ్ఓ వీణ, వైద్య సిబ్బంది దీపిక, సునీత ఏఎన్ఎంలు ,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ అవినాష్ రెడ్డిని సన్మానిస్తున్న శివ నాగేంద్ర, ఓబుల్ రెడ్డి

## వైఎస్ అవినాష్ రెడ్డికి సత్కారం

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 30:**
మైదుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూర్‌బాషా దూదేకుల సంఘం అధ్యక్షులుగా దుర్గం శివ నాగేంద్రను ఎంపిక చేసినందుకు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డిని నూర్ భాషా సంఘం అధ్యక్షులు శివ నాగేంద్ర, మైదుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి లు ఘనంగా సత్కరించారు.శుక్రవారం పులివెందులలోని ఎంపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో శివ నాగేంద్ర, చంద్ర ఓబుల్ రెడ్డి లు ఎంపీ అవినాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీలో నూర్ భాషా దూదేకుల సంఘంకు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తామని తెలిపారు. శివ నాగేంద్ర నాయకత్వంలో నూర్ భాషా సంఘం మరింతగా పార్టీకు సేవలు అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



రికార్డులు పరిశీలిస్తున్న డిఎంఎస్ఓ నాగరాజు

## ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలి

**పి. హెచ్ సి ఆకస్మిక తనిఖీ.. డిఎంఎస్ఓ నాగరాజు..**

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 30:**
ఆసుపత్రికి సిబ్బందిలో ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ నాగరాజు పేర్కొన్నారు. మండల ప్రజలకు జరుగుచున్న వైద్య సేవల వివరాలను వైద్యాధికారిని డాక్టర్ కరిష్మా ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్య కేంద్ర సిబ్బంది యొక్క ముఖ ఆధారిత హాజరును పరిశీలించి ఎన్ సి డి, సీడీ, ఆర్.బి.ఎస్.కె, ఈ ఎచ్ ఆర్, యం. ఆర్ 1c,2 అభా ఐడి ఇమ్మ్యూనైజేషన్, మలేరియా, డెంగీ,చంద్రన చికిత్స 104 వంటి ప్రోగ్రామ్స్ అన్ని 100 శాతం చేయాలనీ సిబ్బందిని ఆదేశించారు. అలాగే రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ మలేరియా అధికారి వెంకటరెడ్డి, జిల్లా ఏపిడేమోల జిస్ట్ ఖాజా మొహిద్దీన్, సూపెరవైజర్ రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ జాన్సన్ వైద్య సిబంది పాల్గొన్నారు.

## గ్రూప్-1 ఫలితాలు సిద్ధం

**విజయవాడ (తెలుగోడు), జనవరి 30:**
గ్రూప్-1 ఫలితాల కోసం అభ్యర్థుల ఎదురుచూపులకు తెరపడనుంది. బుధవారం గ్రూప్-2 ఫలితాలు విడుదల చేసిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 ఫలితాలనూ ప్రకటించేందుకు సిద్ధమైంది. బుధవారం హైకోర్టులో జరిగిన విచారణలో ఫలితాలపై ముందుకెళ్లొచ్చనే ఆదేశాలు వచ్చాయి. దీంతో ఫలితాలు ఇచ్చేందుకు ఏపీపీఎస్సీ సిద్ధ మైంది. హైకోర్టు ఆదేశాల ఉత్తర్వులు కమిషన్కు చేరడంతో ఆలస్యం జరిగింది. ఆ ఉత్తర్వులు గురువారం కమిషన్కు చేరినట్లు తెలిసింది. దీంతో వెంటనే ఫలితాల విడుదలకు కమిషన్ అధికారులు సిద్ధమయ్యారు. కానీ మరొకసారి మొత్తం ప్రక్రియను పరిశీలించాలని అంతర్గతంగా నిర్ణయించారు.

## నేడు దువ్వూరు మండలంలో పింఛన్ల పంపిణీ

**ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి..**

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 30:**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దువ్వూరు మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒకరోజు ముందుగానే చేపట్టనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న 7,123 మంది వృద్ధులు, వికలాంగులు, మరియు వితంతువులకు పింఛన్లు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీని కోసం ప్రభుత్వం 3 కోట్ల 3 లక్షల 27 వేల రూపాయల నిధులను విడుదల చేసిందని వెల్లడించారు.ఈ పంపిణీ కార్యక్రమం శనివారం ఉదయం 7 గంటల నుంచే ప్రారంభమవుతుందని సుబ్బారెడ్డి తెలిపారు. మొత్తం 130 మంది సచివాలయ సిబ్బంది నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదును అందజేస్తారని వివరించారు.



గంజాయి వ్యతిరేకంగా ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్ఐ సురేష్ తదితరులు

# గంజాయికి వ్యతిరేకంగా ఎస్ ఎఫ్ ఐ, డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర

**గుత్తి (తెలుగోడు), జనవరి 30:**
గుత్తిలో శుక్రవారం గంజాయికి వ్యతిరేకంగా ఎస్ ఎఫ్ ఐ మరియు డివైఎఫ్ఐ ల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ఎస్ఐ సురేష్ ,డివైఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న తదితరులు జెండా ఊపి సైకిల్ ర్యాలీ ప్రారంభించారు అనంతపురం జిల్లాలో గంజాయిని నివారించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మరియు భారత ప్రజాతంత్ర యువజన సంఘం డివైఎఫ్ఐ నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా రెండవ రోజు గుత్తి పట్టణంలో స్థానిక గాంధీ చౌక్ సెంటర్ వద్ద సైకిల్ యాత్ర ప్రారంభమైంది. ఈ సైకిల్ యాత్రను గుత్తి పట్టణ ఎస్సై సురేష్ మరియు డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ , డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మరియు జిల్లా కార్యదర్శి రమేష్ గారు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రమేష్ గారు, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి , గుత్తి పట్టణ కార్యదర్శి నవీన్ యాదవ్ , డివైఎఫ్ఐ గుత్తి మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ! రాష్ట్రవ్యాప్తంగా యువతను విద్యార్థుల జీవితాలను నాశనం చేయడానికి గంజాయి మహమ్మారిని అమ్ముతూ గంజాయి ముఠా ప్రయత్నిస్తున్నదన్నారు. గుత్తి పట్టణంలో ప్రముఖ కళాశాలలు మరియు పాఠశాలల్లో విద్యార్థులే లక్ష్యంగా చాక్లెట్ల రూపంలోనూ సిగరెట్ల రూపంలోనూ ఫెవికాల్ రూపంలోనూ గంజాయిని అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకొని ప్రయోజకులవ్వాల్సిన విద్యార్థులు మరియు సమాజంలో భావి భారత పౌరులుగా ఉన్నతంగా బ్రతకాల్సిన యువత గంజాయి ముఠా కబంధహస్తాల్లో చిక్కి బలి పశువులవుతున్నారన్నారు. రాజకీయ పార్టీల అండదండలతో గంజాయి ముఠా విచ్చలవిడిగా చిలరేగిపోతున్నారన్నారు. పాఠశాలలు కళాశాలలే టార్గెట్గా గంజాయి ముఠా రెచ్చిపోతుంటే పోలీసు వ్యవస్థ నిచ్చేష్టులయ్యారున్నారు. ఇటువంటి తరుణంలో గంజాయి రహిత ప్రాంతం సాధించాలనే ఉద్దేశంతో భారత విద్యార్థి ఫెడరేషన్ డివైఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్ల సమావేశంలో మాట్లాడుతున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసీ ప్రభాకర్ రెడ్డి.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలపై సమావేశం

### తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి..

**యాడికి (తెలుగోడు), జనవరి 30:**
యాడికి శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలపై శుక్రవారం స్వామివారి ఆలయంలో తాడిపత్రి మున్సిపాల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి కమిటీ సభ్యులతో గ్రామ పెద్దలు ప్రజలతో సమావేశం నిర్వహించారు యాడికి నందు ఫిబ్రవరిలో జరగనున్న శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల గురించి సమావేశం నిర్వహించి అందరూ కలిసికట్టుగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం స్వామివారి ఆలయంలో జెసి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు హరి కృష్ణ శర్మ ప్రభాకర్ రెడ్డికి శాలువతో పూల మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.


శివలక్ష్మి చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జెసి ప్రభాకర్ రెడ్డి

# శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో మాఘమాస పూజలు

### నందీశ్వరునికి అభిషేకం...

**బెళుగుప్ప (తెలుగోడు), జనవరి 30:**
బెళుగుప్పలో వెలసిన శ్రీ ధర్మస్థలం మంజునాథ స్వామి ఆలయంలో శుక్రవారం మాఘ శుద్ధ త్రయోదశి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు చిరంజీవి స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీ మంజునాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముఖ్యంగా శ్రీ నందీశ్వర స్వామికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు..


శ్రీ మంజునాథ స్వామి


నందీశ్వరునికి అభిషేకం చేస్తున్న అర్చకులు. నందీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

# ముగిసిన సునామా జకినీ మాత వార్షికోత్సవ వేడుకలు

**గుత్తి (తెలుగోడు), జనవరి 30:**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డులో కేంద్రీయ విద్యాలయం ఎదురుగా ఉన్న అఖిల భారత ఆరే కటిక కుల దేవతలు శ్రీశ్రీశ్రీ సునామా జకీని మాత అమ్మవారి 23వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. అఖిల భారత కార్యకర్తల ఆరాధ్య దైవం సునామా జగని మాత అమ్మవారి 23వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత పాల్గొని ఆలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఆరెకటిక డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ హెచ్.హరికృష్ణ మరియు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున ఆరెకటిక కులస్తులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యేలకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సాగర స్వాగతం పలితాలు అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆరెకటికల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకార అన్నివేళలా అందిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం పేర్కొన్నారు.


సునామా జకని మాత ఆలయం వద్ద మంత్రి సవిత, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు స్వాగతం పలుకుతున్న దృశ్యం


సునామా జకని మాత 23 వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తదితరులు

# గుత్తిలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు

**గుత్తి (తెలుగోడు), జనవరి 30:**
గుత్తి టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే జయరాం తన కుమారుడు యువనేత పామిడి, గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కలిసి శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు పరిచారని ప్రజా హితం కోరే ముఖ్యమంత్రి ఎల్లప్పుడూ ప్రజలకు ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించాలని ఆదేశించారు. ఆదేశాల మేరకు గుత్తి పట్టణంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో తమకు విన్నవించారని సంబందించిన అధికారులతో మాట్లాడి ఇక్కడికి ఇక్కడే పరిస్కారం అయ్యే సమస్యలను పరిష్కరించామని ఇంకా కొన్ని సమస్యలు పార్టీ కార్యాలయం కి పంపడం జరుగుతుంది అని ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ప్రజలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఈసందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమం లో గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు సంబంధిత అధికార సిబ్బంది మరియు గుత్తి పట్టణ మరియు మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ప్రజా దర్బార్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# కుష్టువ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన

### డిపిఎమ్ఓ రామచంద్ర..

**యాడికి (తెలుగోడు), జనవరి 30:**
జిల్లా లెప్రసీ మరియు టీ బి కంట్రోల్ అధికారి డాక్టర్ బి జయలక్ష్మి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య అధికారులు యాడికి మెడికల్ ఆఫీసర్ పరమేశ్వర్ మరియు డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో డిపిఎమ్ఓ రామచంద్ర యాడికి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాడికి సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. కుష్టువ్యాధి రహిత దేశంగా చేయాలని, మహాత్మా గాంధీ కన్న కలలు నెరవేరాలని డి పి ఎం ఓ రామచంద్ర అనారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశం ప్రకారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆశా కార్యకర్తలు అందరికీ డెంగ్యూ జ్వరం, మాడ్యూల్స్ అందజేశారు. ప్రజలకు డెంగ్యూ జ్వరంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ రామచంద్ర సిహెచ్ఓ జుబేదా, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, పీహెచ్ఎన్ శోభకుమారి మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎంలు ఎం పి హెచ్ ఎ మేల్ ఎం.ఎల్.హెచ్.పీలు ఆశా కార్యకర్తలు మొదలగు పాల్గొన్నారు.


డిపిఎమ్ఓ రామచంద్ర ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య అధికారులు సిబ్బంది

# ఇంటింటి చెత్త సేకరణ పరిశీలన

### డిప్యూటీ ఎంపీటీవో.శశికళ,,

**యాడికి (తెలుగోడు), జనవరి 30:**
యాడికి మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో శుక్రవారం ఇంటింటి చెత్త సేకరణ పరిశుభ్రత పై డిప్యూటీ ఎంపీడీవో శశికళ పరిశీలించి ప్రజలకు అవగాహన కలిగించాడు. ఇంటింటికి వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కలిగిస్తూ పరిశీలించారు. తడిచెత్త, పొడిచెత్త వేరువేరుగా వేసున్న వాటిని పరిశీలించాడు సిబ్బందికి వాటిని చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి వేరు వేరుగా వేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు తడిచెత్త, పొడిచెత్త వేరు వెయ్యడం వల్ల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని తకలించి వాటి వలన ఎరువులు తయారుచేసి వాటిని రైతులకు అమ్ముతామన్నారు. దీనివల్ల పంచాయితీకి ఆదాయ వస్తుందని తెలిపారు. గ్రామంలో మురికి కాలవలు శుభ్రపరిచి బీజింగ్ పౌడర్ వేయించి పరిశుభ్రం పాటించాలని ప్రజలకు అవగాహన కలిగించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శశికళ తో రాయలచెరువు కార్యదర్శి అరుణ్ కుమార్ తోపాటు పంచాయతీ. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రాయల చెరువు లో ఇంటింటి చెత్త సేకరణ పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ కార్యదర్శి అరుణ్ కుమార్


రాయల చెరువు లో ఇంటింటి చెత్త సేకరణ పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ కార్యదర్శి అరుణ్ కుమార్


తేనేటి విందుకు హాజరైన మంత్రి సవిత, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# మంత్రి, ఎమ్మెల్యేలకు తేనేటి విందు

**గుత్తి (తెలుగోడు), జనవరి 30:**
గుత్తి పట్టణంలో అఖిల భారత కటిక కులదేవతల శ్రీ శ్రీ సునామా జకినీ మాత , శ్రీ మల్కుమాగు జకినీ మాత అమ్మ 23వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటానికి గుత్తికి విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవిత, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవ్ తన స్వగృహంలో ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. తొలుత వారికి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.తీ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


అన్నదానం చేస్తున్న నిత్యసురభి ట్రస్టు సభ్యులు

# విద్యార్థులకు అన్నదానం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 30 :**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ .పర్సన్. శ్రీమతి. డాక్టర్. ఎస్.నిర్మల మురళి విద్యార్థులకు అన్నదానం చేశారు. శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థులకు శుక్రవారం అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు అనంతలక్ష్మి కళాశాల సి ఎస్ ఈ, హెచ్ ఓ డి భార్గవి, ఆమె భర్త సచిన్ వారి కుమారుడు త్రివిక్రమ్ రాజ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానంతో ఒక ప్యాకెట్ బియ్యము అరటి పళ్ళు మరియు బిస్కెట్లు కార్యక్రమమునకు సాకారం అందించారు. అన్నదానంతో పాటు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్మలమురళి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఉన్న దానిలో విద్యార్థులు సర్దుకుపోయే మనస్తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. చదువుకు మించిన సంపద లేదన్న విషయాన్ని గ్రహించి ప్రతి ఒక్కరూ చదువులో రాణించాలన్నారు. మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని, సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని చెప్పారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద, చక్రపాణి , ట్రస్ట్ సభ్యులు సుజాతమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.


. తమ్ముడే పల్లి గ్రామ సచివాలయం వద్ద లబ్ధిదారులకు ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం.

# తమ్ముడేపల్లిలో లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ

### తెలుగు యువత కార్యదర్శి హనుమంతరాయ..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 30:**
మండల పరిధిలో తమ్ముడే పల్లి పంచాయతీ పరిధి లో సచివాలయం దగ్గర కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇంటి పట్టా అర్హులకు ఇల్లు లేని నిరుపేదలకు వారికి పట్టా లు పంపిణీ చేయాలని మడకశిర ఎమ్మెల్యే , టీటీడీ బోర్డు సభ్యులు జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఇంటి పట్టాలు శుక్రవారం నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి హనుమంతరాయ, మాజీ ఎంపీటీసీ చంద్రప్ప,, సర్పంచ్ సదానంద గౌడ్,,శివలింగప్ప, శీను, కే.మారుతి రెడ్డి కాంతరాజు, నాగోనపల్లి సిద్దేశ్వరప్ప, హనుమంతరాయప్ప, అధికారులు సమక్షంలో పంపిణీ చేశారు


లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న తెలుగు యువత కార్యదర్శి హనుమంతరాయ

# 3న క్యాబినెట్ సమావేశం

**విజయవాడ (తెలుగోడు), జనవరి 30:**
ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 10.30 గంటలకు సీఎం చంద్రబాబు నేతృత్వంలో మంత్రిమండలి సమావేశం జరుగనుంది. కేబినెట్ భేటీలో తిరుమల లడ్డూ కల్తీ అంశంపై చర్చించే అవకాశం ఉంది.



# ఏపీ సూపర్‌కప్‌లో పృథ్వి హ్యాట్రిక్ షో

### ఉత్కంఠభరిత పోరులో గోదావరి ఎఫ్‌సీకి విజయం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 30 :**
అనంతపురం: ఏపీ సూపర్‌కప్ ఫుట్‌బాల్ టోర్నీలో గోదావరి ఎఫ్‌సీ ఫార్వర్డ్ పృథ్వి అద్భుత ప్రదర్శనతో మెరిశాడు. ఆర్‌డీటీ స్టేడియం, అనంతపురంలో కొల్లేరు ఎఫ్‌సీతో జరిగిన మ్యాచ్‌లో పృథ్వి హ్యాట్రిక్ సాధించి గోదావరి ఎఫ్‌సీకి 3--2 తేడాతో ఉత్కంఠభరిత విజయాన్ని అందించాడు. మ్యాచ్ ఆరంభంలోనే 5వ నిమిషంలో గోల్‌తో స్కోరు ప్రారంభించిన పృథ్వి, 40వ నిమిషంలో మరో గోల్ చేసి జట్టును ఆధిక్యంలో నిలిపాడు. అనంతరం 45వ నిమిషంలో అద్భుతమైన వ్యక్తిగత నైపుణ్యంతో చేసిన సోలో గోల్‌తో హ్యాట్రిక్ పూర్తి చేశాడు. ఈ గోల్ టోర్నీలోనే అత్యుత్తమ గోల్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ విజయంతో గోదావరి ఎఫ్‌సీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరుకుంది. రౌండ్-రాబిన్ లీగ్‌లో ఇంకా నాలుగు మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో, డిఫెండింగ్ ఛాంపియన్‌నైన గోదావరి ఎఫ్‌సీ వరుసగా రెండోసారి టైటిల్ సాధించే దిశగా బలమైన పోటీదారుగా నిలిచింది.
దేశంలోనే భారీ బహుమతి మొత్తం కలిగిన ఫుట్‌బాల్ టోర్నీల్లో ఏపీ సూపర్‌కప్ ఒకటి. మొత్తం ?10 లక్షల ప్రైజ్‌మనీతో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో కొరమండల్, కొల్లేరు, పెన్నా, గోదావరి, విశాఖ, వంశధారా, నల్లమల, తుంగభద్ర అనే ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. ప్రతి జట్టు ఆంధ్రప్రదేశ్‌లోని ఒక ప్రాంతాన్ని ప్రతినిధ్యం వహిస్తోంది. ఈ టోర్నీ రౌండ్-రాబిన్ పద్ధతిలో జరుగుతుండగా, ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి 4న జరగనుంది. అన్ని మ్యాచ్‌లను యూట్యూబ్‌లో " ఏపీ సూపర్ కప్ 2026 ఏపీఎఫ్ఏ బిఆఫీసియల్" ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం వీక్షించవచ్చు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎంపీ కేశినేని శివనాథ్

**తిరుమల (తెలుగోడు), జనవరి 30 :**
తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని శుక్రవారం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కుటుంబ సమేతంగా సతీమణి కేశినేని జానకీ లక్ష్మి, కుమారుడు కేశినేని వెంకట్, కుమార్తె కేశినేని స్నిగ్ధ లతో పాటు టిడిపి నాయకులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. తిరుమల చేరుకున్న ఎంపీ కేశినేని శివనాథ్ కు దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తిశ్రద్ధలతో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, శ్రేయస్సు, సుఖ సంతోషాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ,రైతులు, యువత, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కూడా ఆయన ఆకాంక్షించారు. దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి కొంతసేపు గడిపిన ఎంపీ తిరుమల శ్రీవారి దర్శనం తనకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా చదివితే పదిలో అత్యధిక మార్కులు

### 10వ తరగతి విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి ప్రిపరేషన్‌పై ఆరా .. డీఈవో ప్రసాద్ బాబు...

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 30 :**
ప్రణాళికా బద్ధంగా చదివితే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించవచ్చునని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు 10వ తరగతి విద్యార్థులతో పేర్కొన్నారు. శుక్రవారం బెళుగుప్ప మండలం పరిధిలోని కాలువపల్లి లో పదవ తరగతి చదివి విద్యార్థుల ఇళ్ల వద్దకు డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ తో కలసి డిఇఓ ప్రసాద్ బాబు 10 విద్యార్థుల ప్రిపరేషన్ పై ఆరా తీశారు. మొదట వారు కాలువపల్లి లో గ్రామదేవత శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పదవ తరగతి చదివే విద్యార్థుల ఇళ్ల వద్దకు వారు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో డీఈవో ప్రసాద్ బాబు మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్నాయని విద్యార్థులను ఎటువంటి పనులకు ఉపయోగించుకోకుండా చదువు మీద ప్రత్యేక శ్రద్ధ కల్పించాలని, రాత్రి, తెల్లవారుజామున చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా, లక్ష్యంతో చదివితే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించే అవకాశం ఉందని విద్యార్థులకు సూచించారు. ఫిబ్రవరిలో ప్రీ ఫైనల్ పరీక్షల జరుగుతాయని వాటిలో కూడా బాగా చదివి రాయాలన్నారు. ఈ పరీక్షలలో ఏమైనా తప్పులు దొర్లిన పబ్లిక్ పరీక్షలకు ఇంకా బాగా చదివే అవకాశం ఉంటుందన్నారు. మీ భవిష్యత్తు బాగుండాలంటే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలే ముఖ్యమన్నారు. కావున వాటిపై దృష్టి పెట్టి బాగా చదవాలని విద్యార్థులకు సూచించారు..



కాలువపల్లిలో విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి ఆరా తీస్తున్న డీఈవో ప్రసాద్ బాబు, డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ -2 హరికృష్ణ



కాలువపల్లిలో శుక్రవారం రాత్రి పదవ తరగతి చదివే విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి ఎలా చదువుతున్నారని ఆరా తీస్తున్న డీఈవో ప్రసాద్ బాబు, డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ -2 హరికృష్ణ,

# చివరి రోజు ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**అమరాపురం (తెలుగోడు), జనవరి 30 :**
హిందూపురం బాలాజీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో సడ్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల యందు చివరి రోజు ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. వీరభద్రప్ప ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము నకు డాక్టర్ రాజ్ కుమార్ వృద్ధులు , పిల్లలు, మహిళలు, వారి యొక్క ఆరోగ్య సమస్యలను అడిగి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సడ్లపల్లి గ్రామంలో ప్రజలలో విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సడ్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ, నాగమణి, ఎన్.ఎస్..ఎస్. పిఓ. భాస్కర్ కళాశాల అధ్యాపక బృందం మమత, కార్తికేయని విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హిందూపురం బాలాజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వీరభద్రప్ప



డాక్టర్ రాజ్ కుమార్ ఆరోగ్య సమస్యలపై వివరిస్తున్న దృశ్యం. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన దృశ్యం



# రాష్ట్రాన్ని హార్టికల్చర్, కోకో హబ్ గా రూపొందిస్తాం

### మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు..

**ఏలూరు (తెలుగోడు), జనవరి 30 :**
రాష్ట్రాన్ని హార్టికల్చర్, కోకో హబ్ గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. స్థానిక చింతలపూడి రోడ్డులోని బాలాజీ గార్డెన్స్ ఫంక్షన్ ఫంక్షన్ హాలులో శుక్రవారం రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సును మంత్రి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కోకో ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. కోకో పంటను మరింత విస్తీర్ణంలో పెంచేలా రైతులను ప్రోత్సహించేందుకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన కోకో ఉత్పత్తి, సాగులో తీసుకోవలసిన మెళకువలు, మార్కెటింగ్ సౌకర్యాలు, తదితర అంశాలపై అధికారులు, ఉద్యానవన శాస్త్రవేత్తలతో కోకో అభ్యుదయ రైతులకు అవగాహన కలిగించడమే రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. రైతుల ప్రతీ సమస్యను ముందుగానే తెలుసుకుని వాటి పరిష్కార దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర జిఎస్డిపి లో వ్యవసాయం 50 వేల కోట్ల రూపాయలు ఉంటె ఉద్యానవన శాఖ 1. 68 లక్షల కోట్లు ఉందన్నారు. రాష్ట్రంలో రైతులకు మంచి ఆదాయం అందించేలా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, ఉద్యానవన రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు, ఆటోమేషన్ అందిస్తున్నామన్నారు. విజయవాడలో అంతర్జాతీయ స్థాయిలో హార్టికల్చర్ కాంక్లేవ్ సదస్సును త్వరలో పెద్దఎత్తున నిర్వహించి ఉద్యానవన పంటల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ని ఏర్పాటు చేసి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకానికి గత ప్రభుత్వం 7500 కోట్లు కేటాయించినప్పటికీ, 5 సంవత్సరాలలో కేవలం 1300 కోట్లు రూపాయలు మాత్రమే రైతులకు అందించిందన్నారు. తమ ప్రభుత్వం గత బడ్జెట్లో 300 కోట్లు కేటాయించి సంవత్సరకాలంలో 1200 కోట్ల రూపాయలు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకానికి రైతులకు అందించామన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన కోకో ఉత్పత్తిపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామని, పంట కోత అనంతరం కోకో గింజల నాణ్యత తగ్గకుండా ఉండేలా తీసుకోవలసిన చర్యలపై రైతులకు తెలియజేస్తున్నామన్నారు. దీని కారణంగా కోకో పంటకు మంచి ధర లభిస్తుందన్నారు. కోకో పంట సాగులో తక్కువ ఖర్చుతో, నాణ్యమైన పంట అధిక దిగుబడి, రైతుకు లాభసాటిగా ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. కోకో కాంక్లేవ్ సదస్సును శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కలిస్తారని, నాణ్యమైన కోకో ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ప్రభుత్వ, బ్యాంకర్ల సహకారం తదితర అంశాలు కాంక్లేవ్ లో తెలియజేస్తారన్నారు.
జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 44 వేల 984 ఎకరాలలో కోకో సాగవుతూ, 10 వేల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తితో దేశంలోనే ఏలూరు జిల్లా ప్రథమస్థానంలో ఉందన్నారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లా జిడిపి వృద్ధిలో లో ఉద్యానవన పంటల పాత్ర ప్రధానమైనదన్నారు. పంట కోత అనంతరం కోకో గింజల నాణ్యత తగ్గకుండా ఉండేలా తీసుకోవలసిన చర్యలపై రైతులకు అవగాహన కాలిస్తున్నామన్నారు. జిల్లాలో అదనంగా 1200 హెక్టార్లలో కోకో పంట వేసేలా 15 వేల మంది రైతులకు శిక్షణ అందించామన్నారు. నాణ్యమైన కోకో గింజల సాగుపై అధ్యాయానికి జిల్లాలోని కోకో అభ్యుదయ రైతులను కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు పంపించామన్నారు. జిల్లాలో 100 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాట్లలో భాగంగా 7 చాకొలేట్ పరిశ్రమలు డ్వాక్రా సంఘాలచే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.
ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన కోకో ఉత్పత్తికి రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సులో శాస్త్రవేత్తల సూచనలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం కోకో పంటకు ధర లేనప్పుడు రాష్ట్రప్రభుత్వం కిలోకి 50 రూపాయలు అందించిందన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సు శాస్త్రవేత్తలు అందించే సూచనలతో కోకో రైతులు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన కోకో అధిక దిగుబడి సాధించాలన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ కోకో ఉత్పత్తిలో దేశంలో చింతలపూడి నియోజకవర్గం ప్రథమస్థానంలో నిలుస్తుందన్నారు. విదేశాల నుండి కోకో మొక్కలు దిగుమతి చేసుకుని వినియోగిస్తే కోకో నాణ్యతనాణ్యమైన కోకో ఉత్పత్తి సాధించి, కోకో ధరలో విదేశాలతో పోటీపడవచ్చన్నారు. చాకొలేట్ ఆరోగ్యానికి మంచిదని, యూరప్ దేశాలలో సంవత్సరానికి 9 కేజీలకు పైగా చాకొలేట్ వినియోగం ఉంటె, మన దేశంలో కేవలం కేజీ మాత్రమే వినియోగిస్తున్నారన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ దేశంలోనే అధిక కోకో ఉత్పత్తి చేస్తున్న ఏలూరు జిల్లాలో కోకో ప్రాసెసింగ్ యూనిట్లు, చాకొలేట్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.
దేశంలో కోకో మొక్క 3 నుండి 4 కేజీలు కోకో గింజలు ఉత్పత్తి చేస్తుంటే, విదేశాలలో 8 కేజీల వరకు దిగుబడి వస్తుందన్నారు. నాణ్యమైన కోకో ఉత్పత్తి చేస్తే కేజీకి 150 రూపాయలకు పైగా అదనంగా ఆదాయం లభిస్తుందని, ఈ దిశగా రైతులకు అవగాహన కలిగించాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ కమీషనర్ కె. శ్రీనివాసులు, ఏలూరు ఉద్యానవన శాఖాధికారి సాజా నాయక్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఇడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, హార్టికల్చర్ వైస్ ఛాన్సలర్ ఉద్యానవన శాఖ అధికారులు, సిబ్బంది మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, ఉద్యానవన విభాగానికి చెందిన జాతీయ సంస్థల డైరెక్టర్లు / అధిపతులు , ఖాూఖ, జాూఫీూజా, పరిశోధనా సంస్థలు మరియు సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ (జశీజు) ప్రతినిధులు మరియు జాతీయ బ్యాంకు ప్రతినిధులు,, కోకో ప్రాసెసింగ్ పెట్టుబడి దారులు, కోకో అభ్యుదయ రైతులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ధైర్యం ఉంటే కల్తీ లడ్డూపై అసెంబ్లీకి రండి

### సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య ..

**విజయవాడ (తెలుగోడు), జనవరి 30 :**
కోట్లమంది భక్తుల ఆరాధ్య దైవం తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాలలో కల్తీపై చర్చించేందుకు ధైర్యం ఉంటే, మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య సవాల్ విసిరారు. శుక్రవారం ఆయన గురునానక్ కాలనీలోని విజయవాడ ఎంపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. లడ్డూలో పాల చుక్క కొనని కంపెనీల నుంచి రసాయనాలతో కూడిన కల్తీ నెయ్యి సరఫరా చేసి దేవుని సొమ్మును లూటీ చేశారని సిట్ దర్యాప్తులో తేలితే, తేలు కుట్టిన దొంగల్లా నెయ్యిలో జంతువుల కొవ్వు లేదని సిట్ తేల్చిందంటూ డొంక తిరుగుడు సమాధానాలు చెబుతున్నారని అన్నారు. 59 లక్షల 71 వేల కిలోల కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీ పాపం మీది కాదా? అని ప్రశ్నించారు. హవాలా పద్ధతిలో ఏజెంట్లను నియమించి కల్తీ నెయ్యి సేకరించారని, తద్వారా రూ. 234 కోట్లు దోచారని, టిటిడి మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పిఎ చిన్నప్ప ఖాతాలో రూ. 4 కోట్ల 85 లక్షలు ఉన్నాయని ఆరోపించారు. భరత్ భాయ్ ఠాకూర్ అనే ఏజెంట్ ద్వారా



విజయవాడ ప్రాంతంలోని వైసీపీ నాయకులకు కూడా రూ. 12 కోట్ల 55 లక్షలు అందాయని తెలిపారు. వీటిలో వైకాపా నాయకులు తలశిల రఘురాం, దేవినేని అవినాష్, జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు వాటాలు ఎంతో తేలాలని పేర్కొన్నారు. గత ఐదేళ్ళు హూ కిల్డ్ బాబాయి అంటే వైసీపీ నాయకులు ఒక్కరూ సమాధానం చెప్పలేదని, ఇప్పుడైనా హూ ఫీ చీటర్స్ ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. సిట్ విచారణలో రెడ్ హ్యాండెడ్ గా దొరికిన కల్తీ దొంగలు ప్రభుత్వం పై నిందలు వేస్తూ రెచ్చి పోతున్నారని, తప్పు చేసిన వారికి ఎదురు దాడి చేయటం తప్ప మరో మార్గం ఏముంటుంది అన్నారు.

# కన్నుల పండువగా స్వర్ణ రథోత్సవం

**శ్రీశైలం (తెలుగోడు), జనవరి 30 :**
ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు శ్రీశైలంలో శ్రీస్వామి అమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించారు. వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించారు. ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం 7.30 గంటలకు స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించారు.



స్వర్ణ రథోత్సవంలో పాల్గొన్న అధికారులు, అర్చకులు



స్వర్ణ రథోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు



స్వర్ణ రథం వద్ద పూజలు చేస్తున్న అర్చక స్వాములు

సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో సంప్రదాయ నృత్యం భక్తుల్ని ఎంతగానో కట్టుకున్నాయి స్వర్ణరథోత్సవంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు, అర్చకస్వాములు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



నృత్యం చేస్తున్న కళాకారులు



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 30 :**
జిల్లాలో మూడు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం నియోజకవర్గంలోని, గుడుపల్లె మండలం అగస్త్య ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం 4.10 నిమిషాలకు హెలిప్యాడ్ చేరుకున్నారు. స్వాగతం పలికిన వారిలో చిత్తూరు ఎం పి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, మనోహర్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,
పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డా.సురేష్, రెస్కో చైర్మన్ ప్రతాప్, ఎ ఎం సి చైర్మన్ జి ఎం రాజు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి తుషార్ దూడి, కడా పిడి వికాస్ మర్మత్, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, నగరి, ఎం ఎల్ ఏ లు గురజాల జగన్ మోహన్, కె.మురళి మోహన్, అమర్నాథ్ రెడ్డి, భాను ప్రకాశ్ నాయుడు, చూడ చైర్మన్ కటారి హేమలత, ద్రవిడ యూనివర్సిటి వి సి, దొరసామి నాయుడు, ఆర్ డి ఓ శ్రీనివాస్, వెల్ఫేర్ స్టేట్ డైరెక్టర్ భాష్యం విశ్వనాథ్ నాయుడు, శాంతిపురం మండలం ప్రెసిడెంట్ నందిగాం ఉదయ్ కుమార్ నాయుడు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు ముఖ్యమంత్రి కి స్వాగతం పలికారు .

# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

**నీటి సంరక్షణపై కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్**
**లివిద్యార్థులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు**
**ఆగస్త్య అకాడమీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు..**
**కుప్పంలో కృష్ణా జలాలకు హారతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..**



విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 30 :**
విద్యార్థులు వినూత్నంగా ఆలోచన చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వినూత్న ఆలోచనలకు భవిష్యత్ కాలంలో మంచి అవకాశాలు దక్కుతాయన్నారు. వినూత్నంగా ఆలోచన చేసేవారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని... యువత ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గానికి శుక్రవారం చేరుకున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలోని టీచర్ ట్రైనింగ్ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ. 3 కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసింది. ఏడాదికి 5 వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా ఆగస్త్య విద్యాచల్ అకాడమీ శిక్షణ ఇవ్వనుంది. ఆధునిక, శాస్త్రీయ శిక్షణా కేంద్రంగా అగస్త్య విద్యాచల్ అకాడమీకి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. బ్లాక్ రిసోర్స్ సెంటర్లు, లైవ్ ఇంట్రాక్షన్ కోసం టూ వే బ్రాడ్ కాస్ట్ స్టుడియోలతో అత్యాధునిక ఏర్పాట్లు ఈ టీచర్ ట్రైనింగ్ సెంటర్లో చేశారు. అకాడమీలోని శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి ట్రైనింగ్ సెంటరుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు అకాడమీ ప్రాంగణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్ కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రూ.10 కోట్ల వ్యయంతో అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మించేలా ప్రణాళికలను సిద్ధం చేసింది ఆగస్త్య అకాడెమీ సెంటర్. ప్రస్తుతం 240 మందికి అకాడెమిషన్ ఫెసిలిటీ కల్పిస్తుండగా... దీన్ని మరింత విస్తరిస్తూ ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ నిర్మాణాలు చేపట్టింది. ఇదే ప్రాంగణంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఒబెరాయ్ విజిటర్స్ సెంటర్ కు సీఎం శంకుస్థాపన చేశారు. మల్టీ మీడియా ఎక్స్ పీరియన్స్ కలిగించేలా విజిటర్స్ సెంటర్ రూపకల్పన చేసినట్టు ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ ప్రతినిధులు సీఎంకు వివరించారు.

***ట్రైనింగ్ పరిశీలన... విద్యార్థులతో ముఖాముఖి***

ట్రైనింగ్ తీసుకుంటున్న టీచర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పలకరించారు. రకరకాల కిట్లతో టీచర్ ట్రైనింగ్ ఇస్తున్న విధానాన్ని పరిశీలించారు. పిల్లలకు సులువుగా అర్థమయ్యే రీతిలో బోధన ఏ విధంగా చేయాలనే అంశంపై శిక్షణ తీసుకుంటున్నట్టు సీఎంకు టీచర్లు వివరించారు. ఆ తర్వాత అలాగే ఆగస్త్య విద్యాచల్ అకాడెమీలోని ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. అకాడెమీ చేపడుతున్న కార్యక్రమాలు, విద్యార్థులకు శాస్త్ర, సాంకేతికాంశాలపై అందిస్తున్న శిక్షణపై వీడియో ప్రదర్శనను విద్యార్థుల మధ్యలో కూర్చొని ముఖ్యమంత్రి చూశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖ్యమంత్రి ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఈ సంస్థ ఛైర్మన్ రామ్ జీ రాఘవన్ తో నాకు 25 ఏళ్ల నుంచి పరిచయం. మంచి ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభిస్తానని నాతో చెప్పారు... నేను అంగీకరించాను. 25 ఏళ్లుగా ఈ అకాడమీని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. ఇండియాలో ప్రముఖ సెంటరుగా పేరు తెచ్చుకుంది. స్వచ్ఛమైన వాతావరణంలో ఈ అకాడెమీ ఏర్పాటైంది. ఈ అకాడెమీలో చేపడుతున్న విధానాలే ఏపీ ఫ్యూచర్ విధానాలు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను... ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతున్నాను."అని ముఖ్యమంత్రి చెప్పారు.

***భవిష్యత్ ఎలా ఉండబోతోందో విద్యార్థులు అంచనా వేయాలి***

"విద్యార్థుల ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి... భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో భవిష్యత్ రంగంలో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలి. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు... ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గమనించాలి. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి... విద్యుత్ కొనుగోళ్లు ఛార్జీలు తగ్గించగలిగాం. టెక్నాలజీని అందిపుచ్చుకుంటే విద్యుత్ ఛార్జీలను తగ్గించవచ్చు. కుప్పాన్ని ప్రయోగశాలగా చూస్తాను... ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలను తెస్తున్నాం అన్నారు.
హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లను తెచ్చాం... నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సంరక్షణ విషయంలో ఆగస్త్య అకాడెమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, కుప్పం స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

*ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కల్పన..*

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 30 :**
రామకుప్పం ,శాంతిపురం మండలాలకు ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కల్పన తెలిపారు. రామకుప్పం అంగన్వాడి కార్యకర్తలు 2, అంగన్వాడి హెల్పర్లు 35, శాంతిపురం మండలానికి అంగన్వాడీ కార్యకర్త 1, అంగన్వాడి హెల్పర్లు 28 ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. విద్యార్హత పదవ తరగతి పాసై, వివాహిత మహిళగా ఉండాలన్నారు. ఫిబ్రవరి 2 నుంచి శాంతిపురం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కేంద్రంలో దరఖాస్తులను ఫిబ్రవరి 9వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని రామకుప్పం, శాంతిపురం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 30 :**
సీఎం చంద్రబాబు నాయుడు మూడు రోజుల కుప్పం పర్యటన సందర్భంగా కూటమి నేతలు కార్యక్రమాలకు తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర నేత మునస్వామి, మండల అధ్యక్ష ,మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆంజనేయ రెడ్డి కోరారు. కుప్పం, శాంతిపురం మండలంలో జరుగు వివిధ కార్యక్రమాల్లో మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, బిజెపి ,జనసేన పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత నారాయణ చారి, కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, నేతలు శ్రీనివాసులు రెడ్డి, రామ్మూర్తి, చలపతి, చిన్న కృష్ణ, కృష్ణా నాయక్, జయశంకర్, రామకృష్ణప్ప, మహమ్మద్ రఫీ, రవి రెడ్డి, రఘు, బాలురాజు, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ

## కంగుంది హెరిటేజ్ విలేజ్-బౌల్టరింగ్ పార్కు ప్రారంభం

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..**

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 30 :**
కంగుంది హెరిటెజ్ విలేజ్-బౌల్టరింగ్ పార్కును సియం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రూ. 35 లక్షల వ్యయంతో హెరిటెజ్ విలేజ్-బౌల్డరింగ్ పార్కును ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ టూరిజం కౌన్సిల్. కంగుందది హెరిటెజ్ విలేజీలో 32 హోం స్టేలు, 9 టెంట్ అకామిడేషన్లను అందుబాటులోకి టూరిజం శాఖ తెచ్చింది. హోం స్టేలు, టెంట్ అకామిడేషన్లల్లో ఉన్న వసతులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. పర్యాటలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తమిళనాడు, కర్ణాటకకు సమీపంలో కుప్పం ఉండడంతో పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వివిధ రకాల కళాకృతులు, పురాతన గోడ చిత్రాలతో కంగుండి హెరిటేజ్ విలేజ్. రాక్ క్లైంబింగ్ చేసేలా బౌల్డరింగ్ పార్కులో ఏర్పాటు చేశారు. బెంగళూరుకు సమీపంలో కుప్పం ఉండడం పర్యాటకంగా కలిసి వచ్చే అంశమన్నారు. పొరుగు రాష్ట్ర పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. డిస్కవర్ కుప్పం టూరిజం వెబ్ సైట్ను ప్రారంభించారు. కుప్పంలోని పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించేలా టూరిజం వెబ్ సైట్ రూపొందింది. రూ. 4 కోట్ల ఏపీఎస్బీసీఎల్ సీఎస్సార్ నిధులతో కుప్పం పర్యాటక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.18 లగ్జరీ రూంలు, యాంఫీ థియేటర్, మీటింగ్ హాల్, రెస్టారెంట్లతో పున్నమి రిసార్ట్స్ ప్రారంభించారు.



కంగుంది హెరిటెజ్ విలేజ్-బౌల్టరింగ్ పార్కును ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.






# రాష్ట్రంలో తొలి కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ కుప్పంలో ప్రారంభం

**కుప్పంలో మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, కుంగుంది బౌల్డరింగ్ పార్క్..**
**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..**

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 30 :**
కుప్పం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ప్రణాళికా బద్ధంగా వెళ్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. కుప్పంలో తొలి రోజు పర్యటనలో భాగంగా... శుక్రవారం కుప్పం మున్సిపాల్టీ పరిధిలో నవదిశ కేంద్రంలో ఏర్పాటు చేసిన హిందాల్కో-ఆదిత్య బిర్లా గ్రూప్-కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథార్టీ భాగస్వామ్యంతో మల్టీ స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు చేశారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చేలా ఈ సెంటర్ పని చేయనుంది. మల్టీ స్కిల్ డెవలప్ సెంటర్ ద్వారా 2500 కుటుంబాలు లబ్ది పొందనున్నాయి. అలాగే సుమారు 20 వేల మంది యువతకు నైపుణ్యం, సాధికారత లభించేలా మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పని చేయనుంది. సీఎం చొరవతో సంబల్ పూర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తరహాలోనే కుప్పంలో మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారు. కుప్పంలో ఏర్పాటైన స్కిల్ డెవలప్మెంట్, ఇన్నోవేషన్ గేట్ వేగా నవదిశ కేంద్రం వ్యవహరించనుంది. ఆదిత్య బిర్లా మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా వచ్చే మూడేళ్లల్లో 1000 మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించనున్నారు. అలాగే 700 మందికి ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలను రూపొందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూర్టీ, రోబోటిక్స్, మెకట్రానిక్స్, ఫ్యాషన్ టెక్నీషియన్, ఐటీ ల్యాబ్ తదితర కోర్సుల్లో ఆదిత్య బిర్లా మల్టీ స్కిల్ డెవలప్ సెంటర్ నైపుణ్య శిక్షణ ఇవ్వనుంది. నవదిశ కేంద్రంలోని సేవలు అందించే వారితో సీఎం మాట్లాడారు. ఏయే రంగాల్లో నైపుణ్య శిక్షణ అందిస్తున్నారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సులు చేసిన వారికి ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అధునాతన నైపుణ్యాలు అందించాలని సీఎం ఆదేశించారు. వెనుకబడిన నియోజకవర్గంగా ఉన్న కుప్పాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పని చేయాలని కోరారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఫ్యాషన్ టెక్నీషియన్ కోర్సులో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులతో సీఎం ముచ్చటించారు.

***ఆఫీస్ స్పేస్ లేని వారికి బాసటగా కో-వర్కింగ్ స్పేస్..***

ఇక ఇదే నవదిశ కేంద్రంలో కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైస్పీడ్ ఇంటర్నెట్, ఏసీ, ప్యాంట్రీ, స్టోరేజ్ వసతులతో 50 మంది పని చేసుకునేలా కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ ను రూపొందించారు. ఇదే కాకుండా అదనంగా 40 మంది చదువుకునేలా లైబ్రరీ ఏర్పాటు చేశారు. ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ సహకారంతో రూ.1 కోటి వ్యయంతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటైంది. మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, కో-వర్క్ స్పేస్ సెంటర్లను ప్రారంభించిన ముఖ్యమంత్రి అక్కడ చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఓవైపు నైపుణ్యంలో శిక్షణ ఇవ్వడంతోపాటు... ఆఫీస్ స్పేస్ లేని వారికి.. వర్క్ ఫ్రం హోం చేసుకునే వారికి బాసటగా కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ ప్రారంభించామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా ఈ తరహా సెంటర్ కుప్పంలో ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

***కుప్పంలో పర్యాటకులను ఆకట్టుకునేలా టూరిజం అభివృద్ధి..***

అంతకు ముందు కుప్పం రూరల్ మండలంలో వివిధ పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. కుప్పం మండలంలోని కంగుంది హెరిటెజ్ విలేజ్-బౌల్టరింగ్ పార్కును ప్రారంభించారు. రూ.35 లక్షల వ్యయంతో హెరిటేజ్ విలేజ్-బౌల్డరింగ్ పార్కును డిస్ట్రిక్ట్ టూరిజం కౌన్సిల్ ఏర్పాటు చేసింది. బౌల్డరింగ్ పార్కులో ఏర్పాటు చేసిన ట్రెక్కింగ్ బౌల్డర్ ను పరిశీలించారు. అలాగే ట్రెక్కింగ్ పై యువతకు శిక్షణ ఇస్తున్న విదేశీ ట్రైనర్లతో సీఎం మాట్లాడారు. బౌల్డరింగ్ పార్కు పై భాగంలో ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హోం స్టేలు, టెంట్ అకామిడేషన్లల్లో ఉన్న వసతులను ముఖ్యమంత్రి పరిశీలించారు. కంగుంది హెరిటెజ్ విలేజీలో 32 హోం స్టేలు, 9 టెంట్ అకామిడేషన్లను అందుబాటులోకి తెచ్చారు. పర్యాటలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రం నుంచి పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా... తమిళనాడు, కర్ణాటకకు సమీపంలో కుప్పం ఉండడంతో పర్యాటకంగా మరింత అభివృద్ధి





చెందుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అలాగే వివిధ రకాల కళాకృతులు, పురాతన గోడ చిత్రాలను సీఎం పరిశీలించారు. డిస్కవర్ కుప్పం పేరుతో ఏర్పాటు చేసిన టూరిజం వెబ్ సైట్ ను ముఖ్యమంత్రి లాంఛ్ చేశారు. రూ. 4.85 కోట్ల ఏపీఎస్బీసీఎల్ సీఎస్సార్ నిధులతో కుప్పం పర్యాటక అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. కుప్పం పర్యాటక అభివృద్ధికి సంబంధించి ఏపీ బెవరేజెస్ కార్పోరేషన్ అధికారులు ఆ మొత్తానికి ముఖ్యమంత్రికి చెక్కును అందించారు. వీటితో పాటు నూతనంగా నిర్మించిన పున్నమి రిస్టార్ట్స్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ రిసార్ట్స్ లో 18 లగ్జరీ రూంలు, యాంఫీ థియేటర్, మీటింగ్ హాల్, రెస్టారెంట్ ఉన్నాయి. అలాగే ఇదే ప్రాంగణంలో హిల్ వ్యూ కేఫ్ ను కూడా సీఎం ప్రారంభించారు. కొండ కింద నుంచి కుంగింది బౌల్డర్ హిల్ వరకు కాలి నడకనే సీఎం పర్యటించారు. కొండ కింద నుంచి ఇరువైపులా గోడలకు ఉన్న చిత్రాలను పరిశీలించుకుంటూ కొండ ఎగువ భాగం వరకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎంపీ డి.ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ డిప్యూటీ చైర్మన్ మునిరత్నం నాయుడు సహా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, కుప్పం స్థానిక నేతలు పాల్గొన్నారు.



# రజనీ, కమల్ మల్టీస్టారర్ మూవీ



ఇండియన్ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లిన పాన్ ఇండియా చిత్రాలు, సీక్వెల్స్, ప్రీక్వెల్స్ హవా కొనసాగుతూనే ఉంది. ఇదే క్రమంలో మల్టీస్టారర్ సినిమాలపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా టాప్ స్టార్స్ కలిసి కనిపిస్తే ఆ సినిమా రిలీజ్‌కు ముందే భారీ హైప్ క్రియేట్ అవుతోంది. అలాంటి క్రేజీ కాంబినేషన్‌లో ఒకటిగా సూపర్ స్టార్ రజినీకాంత్ మరియు యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ కలిసి నటించే సినిమా గత కొన్నాళ్ల క్రితం ఒక్కసారిగా సెన్సేషన్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఇద్దరు లెజెండరీ నటులు కలిసి కనిపించే ఒక ప్రాజెక్ట్ కమల్ హాసన్ నిర్మాణంలో ఉందన్న వార్తలు ఉన్నప్పటికీ, అది కాకుండా మరోసారి వీరి కలయికలో కొత్త సినిమా రాబోతుందన్న ప్రచారం ఇప్పుడు తమిళ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం, ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌ను 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ టేకోవర్ చేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఈ వార్తలకు మరింత బలం చేకూర్చేలా, నెల్సన్ ఇప్పటికే రజినీకాంత్ ? కమల్ హాసన్ కలయికపై ఒక అనౌన్స్మెంట్ కట్ లేదా కాన్సెప్ట్ వీడియో తరహా విజువల్‌ను సిద్ధం చేస్తున్నాడన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ వెంటనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశం మాత్రం తక్కువగా ఉందని సమాచారం. ప్రస్తుతం నెల్సన్ 'జైలర్ 2'తో పాటు ఇతర కమిట్‌మెంట్స్‌లో బిజీగా ఉండగా, తెలుగులో కూడా ఒక సినిమా చేయాల్సి ఉన్నట్టు తెలుస్తోంది. ఆ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాతే ఈ భారీ మల్టీస్టారర్‌పై దృష్టి పెట్టే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. రజినీకాంత్, కమల్ హాసన్ ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే అది కేవలం సినిమా మాత్రమే కాకుండా ఒక చరిత్రగా నిలుస్తుందన్న అభిప్రాయం అభిమానుల్లో ఉంది. అందుకే ఈ ప్రాజెక్ట్‌పై వస్తున్న ప్రతి చిన్న వార్త కూడా భారీ చర్చకు దారి తీస్తోంది.



టాలీవుడ్ యువ నటుడు తిరువీర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'భగవంతుడు'. పల్నాడు నేపథ్యంలో ఈ సినిమా రాబోతుండగా.. తాజాగా చిత్ర యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది.పల్లెటూరి నేపథ్యంలో సాగే పీరియడ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం టీజర్‌లో చూపించిన విజువల్స్ మరియు తిరువీర్ పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ సినిమాపై భారీ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మసూద, ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో వంటి చిత్రాలతో నటుడిగా తన సత్తా చాటిన తిరువీర్ ఇందులో మరో విభిన్నమైన మరియు భావోద్వేగపూరితమైన పాత్రలో కనిపించబోతున్నాడు. జీజీ విహారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రవి పనస ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై రవి పనస నిర్మిస్తుండగా ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. రిషి నాగరాజు, కాలకేయ ప్రభాకర్, రవీంద్ర విజయ్, మురళీధర్ గౌడ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కాబోతుంది.

# ప్రతి ఇంట్లో కనిపించే కథ..'ఓం శాంతి శాంతి శాంతిః'



'ఓం శాంతి శాంతి శాంతిః' మలయాళంలో విజయవంతమైన 'జయ జయ జయ జయహేకి రీమేక్ ఇది. బాగా చదువుకోవాలని, మంచి ఉద్యోగం చేయాలనీ భవిష్యత్తు గురించి చిన్నప్పట్నుంచీ ఎన్నో కలలు కన్న ఓ సగటు యువతి ప్రశాంతి అలియాస్ శాంతి (ఈషా రెబ్బా). కళాశాలలో జరిగిన ఓ సంఘటనతో చదువును అర్ధాంతరంగా ఆపేసి పెళ్లికి తలూపాల్సి వస్తుంది. కట్టుకున్న అమ్మాయిని తాను చదివిస్తానని మాట ఇచ్చి మరీ శాంతిని పెళ్లి చేసుకుంటాడు చేపల వ్యాపారి ఓంకార్ నాయుడు (తరుణ్ భాస్కర్). పెళ్లి తర్వాతైనా చదువుకోవచ్చనే సంతోషంతో నాయుడుతో కలిసి ఏడడుగులు వేస్తుంది. కానీ, ఆమె ఊహించింది ఒకటి, పెళ్లి తర్వాత జరిగింది మరొకటి. భర్త అనే అహంకారంతో తన కోపాన్నంతా భార్య శాంతిపై ప్రదర్శిస్తుంటాడు ఓంకార్. ఆయనకు కోపం వచ్చిందంటే భార్య చెంప పగిలిపోవల్సిందే. ఇదే విషయాన్ని కన్నవాళ్లతో చెబితే సర్దుకుపోవాలంటూ చెబుతారు. రోజు రోజుకీ భర్త పెట్టే హింస శ్రుతిమించడంతో ఒక రోజు శాంతి ఎదురు తిరుగుతుంది. తానూ చేయి చేసుకోగలననీ భర్తకు బాగా తెలిసేలా చేస్తుంది. దాంతో కంగుతిన్న ఓంకార్ ఏం చేశాడు? ఆ తర్వాత భార్యాభర్తల మధ్య యుద్ధం ఎలా సాగింది? ఇద్దరూ విడిపోయారా? లేదా? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే. భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రతి ఇంటినీ ఆలోచింపజేసే బలమైన కథ ఇది. ప్రతి అమ్మాయి, ప్రతి మహిళ తనని తాను చూసుకునే శాంతి పాత్ర ఇందులో ఉంది. ఓంకార్ నాయుడులా అహంకారం, ఆవేశంతో భార్యలపై చేయి చేసుకున్న మగాళ్లు ఈ సినిమా చూస్తున్నప్పుడు చాలామందే గుర్తుకొస్తారు. గోదావరి నేపథ్యాన్ని జోడించడమే ఈ సినిమాని ప్రత్యేకంగా నిలబెట్టింది. తెలుగుదనం ఉట్టిపడే పాత్రలు, గోదావరి యాస ఈ సినిమాని సొంతం చేసుకునేలా చేస్తాయి. అచ్చమైన గోదావరి ప్రాంతం నేపథ్యాన్ని ఆవిష్కరించే ప్రథమార్ధం ఈ సినిమాకి బలం. కట్టుబాట్ల పేరుతో అమ్మాయిల స్వేచ్ఛని, వాళ్ల హక్కుల్ని హరించి వేస్తున్నామని చెప్పకనే చెబుతాయి ఆ సన్నివేశాలు. ఓంకార్ నాయుడు పాత్ర పరిచయం తర్వాత సన్నివేశాలు సరదా సరదాగా మారిపోతాయి. బ్రహ్మాజీ నేపథ్యంలోని సన్నివేశాలు మరింత సందడిగా సాగుతాయి. శాంతి పాత్ర మెట్టినింట్లోకి అడుగుపెట్టాక అక్కడ ఆమెకి ఎదురయ్యే పరిణామాలు చాలా ఇళ్లల్లో చోటు చేసుకునే గృహ హింసకు అద్దం పట్టేలా ఉంటాయి. శాంతి ఎదురు తిరగడంతోనే కథ మలుపు తిరుగుతుంది. అక్కడ మొదలైన భార్యాభర్తల మధ్య యుద్ధం ఎక్కడ ముగిసిందన్నదే మిగతా సినిమా. ద్వితీయార్థం తర్వాత ఆ ఇద్దరి మధ్య సాగే కొన్ని సన్నివేశాలు పునరావృతం అయినట్టుగా అనిపిస్తాయి. ఓంకార్ నాయుడు పాత్రలో తరుణ్ భాస్కర్ ఒదిగిపోయిన తీరు మెప్పిస్తుంది. ఆయన గోదావరి యాస పలికిన విధానం కూడా బాగుంది. భార్య తిరగబడేంత వరకూ ఒకలా కనిపించిన తరుణ్, భార్య చేతిలో తన్నులు తినప్పట్నుంచి ఆయన ప్రదర్శించిన నటన, హావభావాలు మరో స్థాయిలో ఉంటాయి. శాంతి పాత్రలో ఈషా రెబ్బా నటన ఈ సినిమాకి హైలైట్. ప్రథమార్ధంలో కళ్లతోనే భావాలు పలికిస్తూ పాత్రని పండించింది. భర్తని ఎదిరిస్తూ చేసే యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకుల్ని అలరించేలా ఉంటాయి. బ్రహ్మాజీతోపాటు ఇతర నటులు పాత్రల పరిధి మేరకు మంచి అభినయం ప్రదర్శించారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. దర్శకుడు గోదావరి నేపథ్యాన్ని తెరపై చూపిస్తూ కథని చెప్పిన తీరు, నందకిశోర్ సంభాషణలు ఆకట్టుకునేలా ఉంటాయి.

# అమెజాన్‌లోకి వస్తున్న నారీ నారీ నడుమ మురారి



సంక్రాంతి కానుకగా విడుదలై, విజయం అందుకున్న కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ 'నారీ నారీ నడుమ మురారి' ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఫిబ్రవరి 4 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు కన్నడ, తమిళం, మలయాళం, హిందీలోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుందని సదరు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. సంక్రాంతి బరిలోకి చివరిగా వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. ఇద్దరమ్మాయిల మధ్య నగిలిపోయే వ్యక్తిగా హీరో శర్వానంద్ , హీరోయిన్లుగా సాక్షీ వైద్య, సంయుక్త ఆకట్టుకున్నారు. సీనియర్ నటుడు నరేశ్, సత్య, సునీల్, వెన్నెల కిశోర్ తమ మార్క్ కామెడీతో అలరించారు. వినోదాత్మక కథలపై తనకెంత పట్టుందో దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ సినిమాతో మరోసారి నిరూపించారు. బీటెక్ చేసి ఆర్కిటెక్ట్‌గా పని చేస్తున్న కుర్రాడు గౌతమ్ (శర్వానంద్). నిత్య (సాక్షి వైద్య)తో ప్రేమలో ఉన్న తను.. ఇంట్లో వాళ్లను ఒప్పించి పెళ్లి పీటలెక్కాలని అనుకుంటాడు. ఈ పెళ్లికి తొలుత నిత్య తండ్రి రామలింగం (సంపత్ రాజ్) అడ్డు చెప్పినా.. తర్వాత అంగీకరిస్తాడు. ఆ పెళ్లి రిజిస్టర్ ఆఫీస్‌లో జరగాలని షరతు పెడతాడు. తప్పని పరిస్థితుల్లో దీనికి గౌతమ్ ఓకే అంటాడు. అలా పెళ్లికి దరఖాస్తు చేసుకున్నాక గౌతమ్‌కు ఓ అనుకోని చిక్కు ఎదురవుతుంది. దానికి, కాలేజీలో ప్రేమించిన దియా (సంయుక్త)కు ఉన్న సంబంధం ఏంటి? అసలు వాళ్లిద్దరూ ఎందుకు విడిపోవాల్సి వచ్చింది? ఈ రెండు ప్రేమకథల వల్ల గౌతమ్ తండ్రి కార్తీక్ (నరేశ్) - పిన్ని పల్లవి (సిరి హనుమంతు)ల దాంపత్య జీవితం విడాకుల దాకా ఎందుకు వెళ్లింది? అన్నది మిగతా కథ.

# జియో హాట్‌స్టార్‌లోకి 6న వస్తున్న రాజాసాబ్



ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్'. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దేవనగర సంస్థానానికి ఒకప్పుడు జమిందారు గంగాదేవి (జరీనా వహాబ్). అంత గొప్ప నేపథ్యమున్నా తన మనవడు రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)తో కలిసి గంగమ్మగా సాధారణ జీవితం గడుపుతుంటుంది. తన నాన్నమ్మ అంటే రాజుకు ప్రాణం. వయసు ప్రభావం కారణంగా మతిమరుపు సమస్యలతో బాధపడుతూ ఉంటుంది గంగమ్మ. తనకు సంబంధించిన చాలా విషయాల్ని మరిచిపోయినా తన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం మరిచిపోదు. తనకు కలలో కనిపిస్తున్న తాతని ఎలాగైనా వెతికి తీసుకురమ్మని రాజాసాబ్‌ని కోరుతుంది. కానీ, కనకరాజే తనకున్న రకరకాల విద్యలతో నాన్నమ్మ, మనవడిని నర్సాపూర్ అడవిలోని రాజమహల్‌కి వచ్చేలా చేస్తాడు. ఒక దశలో ఇద్దరినీ చంపేయాలని కూడా అనుకుంటాడు. మార్మిక విద్యలెన్నో తెలిసిన కనకరాజుని రాజాసాబ్ ఎలా ఎదుర్కొన్నాడు? అసలు కనకరాజు గతమేమిటి?అతని లక్ష్యమేమిటి? రాజాసాబ్ జీవితంలోకి వచ్చిన ముగ్గురమ్మాయిలు భైరవి (మాళవిక మోహనన్), ÷-లబెస్సీ (నిధి అగర్వాల్) అనిత (రిద్ధి కుమార్) ఎవరు? తదితర విషయాలను సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.